RNI Reg-No. APTEL/2002/07373

Postal Registration No.VJ/215/2025-27

# నేటి మనదేశమ్

NETIMANADESAM TELUGU DAILY

తెలుగు దినపత్రిక

Simultaneously published from Vijayawada, Visakhapatnam, Tirupati & Hyderabad

సంపుటి :24 Vol. No.24 సంచిక : 74 Issue No. 74 విజయవాడ Vijayawada సంపాదకులు: కె.ఎస్.రంగశాయి: శుక్రవారం 13-03-2026 Friday, March 13 2026 పేజీలు : 8 Pages: 8 వెల: రూ.1-00 Price Rs.1-00

## విచారణకు హాజరుకాని సునీల్ నాయక్



**విజయవాడ, మార్చి 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఏపీ ఉపసభాపతి రఘు రామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్ గురువారం నాటి విచారణ కు హాజరు కాలేదు. ఈ నెల 9 వరకు విచారణకు హాజరు కావాలని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. అయితే, విచారణ అధికారి విజ్ఞప్తి మేరకు ఈనెల 12 వరకు విచారణకు హాజరవ్వాలని స్పష్టం చేసింది. విచారణకు చివరిదైనప్పటికీ సునీల్ నాయక్ హాజరు కాకపోవడంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు సునీల్ నాయక్ దాఖలు చేసిన మధ్యంతర బెయిల్ అర్హత పిటిషన్ హైకోర్టులో విచారణకు రానుంది.




## నీటి వినియోగంలో జాగ్రత్తలు ముఖ్యం

- భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలి
- రాష్ట్రాన్ని పారిశ్రామిక హబ్‌గా మార్చే యత్నం
- జగన్ హయాంలో పెట్టుబడిదారుల పరార్
- జిల్లాల వారీగా పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు
- సంపద సృష్టిస్తేనే మెరుగైన సమాజం సాధ్యం
- రెండో రోజు కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు

**అమరావతి, మార్చి 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** నీటిని సక్రమంగా వినియోగించుకుంటేనే ప్రయోజనం ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. భవిష్యత్ తరాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన రెండో రోజు కలెక్టర్ల సదస్సు ప్రారంభమైంది. పెట్టుబడులు, వైద్యం, సూపర్ సిక్స్- సంక్షేమం, ఆదాయార్జన శాఖలు, విద్య- నైపుణ్యాభివృద్ధి తదితర అంశాలపై చర్చిస్తున్నారు. జిల్లాల వారీగా పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలను సీఎం అధికారులకు వివరించారు. రాష్ట్రాన్ని పారిశ్రామిక హబ్‌గా మార్చేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. సంపద సృష్టించేందుకు ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకోవాలి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఎలా ఉన్నామో మిగతా 2లో..

## డిఫెన్స్ రంగంలో సరికొత్త అధ్యాయం

**జువ్వలదిన్నెలో సాగర్ డిఫెన్స్ సంస్థ ఏర్పాటు... శంకుస్థాపన చేసిన మంత్రి లోకేశ్**

**తొలిదశలో 45కోట్ల పెట్టుబడులు..750మందికి ఉపాధి**

**ప్రాజెక్టుకు శంకుస్థాపనపై మంత్రి నారాయణ హర్షం**



**నెల్లూరు, మార్చి 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాలతో పాటు రక్షణ , తయారీ రంగాల్లోనూ ఏపీని గ్లోబల్ హబ్‌గా మార్చాలన్న లక్ష్యంతో నెల్లూరు జిల్లాలో ఒక భారీ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. నెల్లూరు జిల్లా జువ్వలదిన్నెలో సాగర్ డిఫెన్స్ సంస్థ ఏర్పాటు చేయనున్న అటానమస్ మారిటైం షిప్ యార్డుకు రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ భూమిపూజ చేశారు. ఇది ప్రపంచంలోనే మొట్టమొదటి అటానమస్ మారిటైం షిప్ యార్డు కావడం విశేషం. ఈ ప్రాజెక్టు ద్వారా రక్షణ రంగానికి అవసరమైన అత్యాధునిక నౌకల నిర్మాణం ఇక్కడ జరగనుంది. సాగర్ డిఫెన్స్ ఇంజినీరింగ్ పరిశ్రమ ఏపీకి వస్తున్నందుకు ఆనందంగా ఉందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. దీంతో స్థానిక మత్స్యకారుల జీవితాల్లో మార్పులు వస్తాయన్నారు. ఈ పరిశ్రమ వల్ల 25 వేల మత్స్యకార కుటుంబాలకు లబ్ది జరుగుతుందని చెప్పారు. మత్స్యకార కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. సుదీర్ఘ సముద్ర తీరం ఉండటం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని చెప్పారు. జువ్వలదిన్నెలో అటానమస్ మారిటైమ్ షిప్‌యార్డును సాగర్ డిఫెన్స్ అభివృద్ధి చేయనుంది. మొదటి దశలో రూ.45 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. 750 మందికిపైగా ఉద్యోగాలు కల్పించనుంది. ముంబయి కేంద్రంగా పనిచేసే సాగర్ డిఫెన్స్ సంస్థ.. అన్‌మాన్డ్ మెరైన్ సర్ఫేస్ వెహికల్స్ రంగంలోనూ పనిచేస్తోంది. ఇప్పటికే దేశ నౌకాదళం, ఐడెక్స్ (ఐడీఈఎక్స్), ఇతర భద్రతా సంస్థలతో పని చేస్తోంది. ఇక్కడ ఇంటెలిజెన్స్ మారిటైం సిస్టమ్స్, సెన్సార్లు, కమాండ్ కంట్రోల్ టెక్నాలజీలను అభివృద్ధి చేయనున్నారు. భవిష్యత్తులో ఆధునిక నౌకా దళ కార్యకలాపాలకు ఈ షిప్‌యార్డు కీలకం కానుంది. మానవరహిత నౌకలు , అత్యాధునిక సాంకేతికతతో కూడిన యుద్ధ నౌకల తయారీకి ఈ కేంద్రం చిరునామాగా మారబోతోంది. ఏపీని కేవలం ఐటీ రంగంలోనే కాకుండా.. తయారీ, రక్షణ రంగాల్లో కూడా దేశంలోనే అగ్రస్థానంలో నిలుపుతామని ధీమా మిగతా 2లో..

## క్యాప్ జెమినీ సీఈవో ఐమాన్ ఎజత్‌తో లోకేశ్ భేటీ

- విశాఖలో సంస్థ ఏర్పాటుపై చర్చలు
- విశాఖ టిడిపి ఆఫీస్‌లో లోకేశ్ ప్రజాదర్బార్



**విశాఖపట్నం, మార్చి 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** క్యాప్ జెమినీ గ్లోబల్ సీఈవో ఐమాన్ ఎజత్‌తో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. విశాఖలో క్యాప్ జెమినీ సంస్థ ఏర్పాటుపై చర్చించారు. ఇప్పటికే మధురవాడ ఐటీ పార్కుల్ హిల్-1పై 20 ఎకరాల భూమిని ఈ సంస్థ కోసం పరిశీలించారు. అడివివరం, ఆనందపురం పరిధిలో రెండు చోట్ల సంస్థ ప్రతినిధులు భూములను పరిశీలించారు. తాత్కాలిక కార్యకలాపాలకు సెంట్రల్ పార్కు సమీపంలో ఓ ప్రైవేటు భవనాన్ని ఎంపిక చేశారు. అలాగే విశాఖ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. ఐటి సంస్థలకు అన్ని రకాలుగా అండగా ఉంటున్నామని అన్నారు. ఇకపోతే మంత్రి నారా లోకేశ్ విశాఖపట్నం జిల్లాలో గురువారం పర్యటించారు. విపలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 83వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. తనను కలిసేందుకు పార్టీ కార్యాలయానికి వచ్చిన ప్రజలు, పార్టీ మిగతా 2లో..

## గ్యాస్ కొరతపై విపక్షాల ఆందోళన

**పార్లమెంటు నుంచి బయటకు చేరిన నిరసనలు... మకరద్వారం ముందు విపక్ష ఎంపిల నిరసన ప్రదర్శన**





**న్యూఢిల్లీ, మార్చి 12 (ఆర్ఎన్ఎ):** 'మోడీజి -ఎల్‌పిజి' అంటూ ప్రతిపక్షాలు గురువారం పార్లమెంటు ఎదుట ఆందోళన చేపట్టారు. కమరిషయల్ ఎల్‌పిజి సిలిండర్ల కొరతపై మోడీ ప్రభుత్వం సమాధాన మివ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, డిఎంకె, టిఎంసి, ఎసి సహా పలువురు ఎంపిలు మకరద్వారం ఎదుట ఆందోళన చేపట్టారు. 'నామ్ నరేందర్, కామ్ సరెండర్', 'మోడీజి, ఎల్‌పిజి' అంటూ నినాదాలు చేశారు. ప్రియాంక వాద్రా గాంధీ సహా పలువురు మహిళా ఎంపిలు ఇటుకల పొయ్యిలను ప్రదర్శించారు. ప్రధాని మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేపట్టారు. పశ్చిమాసియా పరిస్థితులు, భారత్‌పై దాని ప్రభావంపై పూర్తి స్థాయిలో చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ సందర్భంగా లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ప్రధాని మోడీపై విరుచుకుపడ్డారు. ఎల్‌పిజి కొరతపై ప్రజలు ఆందోళన చెందవద్దని ప్రధాని పేర్కొన్నారని, కానీ 'పూర్తి భిన్నమైన కారణాల'తో ఆయన తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఎద్దేవా చేశారు. ఎప్‌స్టీపిన్ ్ఫైల్స్, అదానీ కేసులపై ప్రధాని ఆందోళనకు గురవుతున్నారని అన్నారు.

పార్లమెంటుకు వచ్చేందుకు కూడా మోడీ భయపడుతున్నారని, బుధవారం పార్లమెంటులో ఆయన కుర్చీ ఖాళీగా ఉండటం అందరం చూశామని అన్నారు. ప్రజలకు ఆందోళన చెందవద్దని చెబుతున్నారని, కానీ ఆయన ఆందోళనకు గురవుతన్నారన్నది స్పష్టమౌతోందని అన్నారు. గ్యాస్‌పై అబద్దాలాడుతున్న మోదీ సర్కారుగ్యాస్ కొరత విషయంలో కేంద్రం తీరుపై కాంగ్రెస్ మండిపడింది. వాస్తవాన్ని ప్రజలకు చెప్ప కుండా మోదీ సర్కారు అబద్ధమాడుతోందని కాంగ్రెస్ నాయకులు దుయ్యబట్టారు. ఎల్‌పీజీ కొరతపై సభలో చర్చకు డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ సభ్యులు పార్లమెంటు ముందు ప్రదర్శన నిర్వహించారు.

## కాశ్మీర్ మాజీ సిఎం ఫరూక్ అబ్దుల్లాపై హత్యాయత్నం

**తృటిలో తప్పించుకున్న మాజీ ముఖ్యమంత్రి**

**తనది 20 ఏళ్ల పగ అన్న దుండగుడు**



**జమ్ము, మార్చి 12 (ఆర్ఎన్ఎ):** జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లాపై హత్యాయత్నం జరిగింది. ఓ వివాహ వేడుకలో నిందితుడు ఆయనపై కాల్పులకు పాల్పడేందుకు ప్రయత్నించాడు. వెంటనే భద్రతా సిబ్బంది అప్రమత్తమవడంతో.. ఫరూక్ సురక్షితంగా బయటపడ్డారు. 20 ఏళ్లుగా తాను ఫరూక్‌ను చంపాలనుకుంటున్నానని నిందితుడు పోలీసులతో పేర్కొన్నాడు. బుధవారం జమ్మూ శివార్లలోని హోటల్‌లో మిగతా 2లో..

## గిరిజనులకు అభివృద్ధి అందకుండా చేస్తారా?

**అక్కడి పనులను అడ్డుకోవడమేమిటి.... అటవీ అధికారుల తీరుపై మండిపడ్డ సీఎం బాబు**



**అమరావతి, మార్చి 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ప్రభుత్వం ఆమోదించిన ఇళ్లకు కూడా ఫారెస్ట్ క్లియరెన్స్ ఇవ్వకపోవడమేంటని అటవీ అధికారులను సిఎం చంద్రబాబు ప్రశ్నించారు. గిరిజనులకు నీరు, రహదారి, విద్యుత్ వంటి కనీస సదుపాయాలు కల్పించాల్సిందేనని స్పష్టం చేశారు. కలెక్టర్ల సమావేశంలో ఫారెస్ట్ అధికారులపై చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. అభయారణ్యం పేరుతో అభివృద్ధి పనులు ఆపడం సరైనది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతాల్లో ప్రాథమిక సౌకర్యాలకు కూడా అడ్డంకులు సృష్టించడం తగదని పేర్కొన్నారు. పాపికొండల ప్రాంతంలో ఇళ్ల నిర్మాణం, బోర్‌వెల్స్‌కు అనుమతులు ఇవ్వకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికే ఉన్న రహదారిపై గ్రావెల్ లేదా మెటల్ వేయడానికి అభ్యంతరం చెప్పడమేంటనీ సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. అధికారుల వ్యవహార శైలిపై చాలా ఫిర్యాదులు వస్తున్నాయంటూ హెచ్చరించారు. అధికారులు ఇప్పటికైనా మారాలని అన్నారు. సమస్యలు ఉంటే నేరుగా తనకు లేదా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు తెలియజేయాలని సూచించారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరించవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఏలూరు కలెక్టర్, డీఎఫ్‌వో కలిసి ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని హుకుం జారీ చేశారు. అభివృద్ధి పనులు ఆగిపోకుండా అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

## ఏపి జెన్కో రికార్డు విద్యుత్ ఉత్పత్తి

- మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడి
- అధికారుల కృషిని అభినందించిన మంత్రి



**అమరావతి, మార్చి 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** విద్యుత్ ఉత్పత్తిలో ఏపీ జెన్కో జీవితకాల రికార్డు సృష్టించిందని ఆంధ్రప్రదేశ్ విద్యుత్, ఇంధన శాఖల మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. 6101 మెగావాట్లతో జీవితకాల రికార్డు స్థాయిలో ఏపీ జెన్కో ఉత్పత్తి సాధించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రికార్డు స్థాయి విద్యుత్ ఉత్పత్తిపై మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఏపీ సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ అధికారుల నిరంతర మిగతా 2లో..

## ఆనాడు ఒక్కడినే.. ఈనాడు కోట్లాది మంది అండ

- నల్లకాలువ సాక్షిగా ఇచ్చిన హామీ మేరకు పార్టీ స్థాపన
- కోట్లాది మంది ప్రజల గుండెల్లో నిండుగా ఉంది
- పార్టీ ఆవిర్భావ వేడుకల్లో వైఎస్ జగన్



**అమరావతి, మార్చి 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** పార్టీ స్థాపన సమయంలో తాను ఒక్కడినే ఉన్నానని, కానీ ఇప్పుడు కోట్లాది మంది ప్రజల ఆశీర్వాదంతో వైసీపీ ఒక పెద్ద శక్తిగా ఎదిగిందని వైసిపి అధినేత, మాజీ సిఎం జగన్ చెప్పారు. నల్లకాల్వలో ఇచ్చిన మాటే పార్టీ ఆవిర్భావానికి ప్రధాన కారణమైంది. ఆ ఒక్క మాట రాష్ట్ర రాజకీయాల దశ, దిశను మార్చిందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. 2011 మార్చి 12న స్థాపించబడిన వైసీపీ.. ఇప్పుడు 16వ వసంతంలోకి అడుగుపెట్టింది. ఈ సందర్భంగా పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ ఆవిర్భావ మిగతా 2లో..

## నేటి మనదేశమ్ సంపాదకీయం

# ధాన్యం ఎగుమతి, దిగుమతులను సమీక్షించాలి!

పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలతో ఎగుమతులు, దిగుమతులు ఆగిపోయాయి. ఓ రకంగా ఇది మనం సంక్షోభాన్ని సరిదిద్దుకునే సమయంగా భావించాలి. ఇప్పటికే ఇబ్బడిముబ్బడిగా ధాన్యాలు దిగుమతి చేసుకుంటున్నా భారత్ ఈ దశలో వీటిపై పునరాలోచన చేయాలి. దేశీయంగా పప్పు ధాన్యాలు, నూనె ధాన్యాలు విపరీతరంగా పండుతున్నా, రైతులకు కనీస మద్దతు ధరలు చెల్లించడం లేదు. అలాగే వేసిన పంటలను కొనుగోలు చేయడం లేదు. తెలంగాణలో శనగ, మక్కజొన్నలకు డిమాండ్ లేకుండా పోయింది. శనగ కొనుగోళ్లపై స్పష్టత కరవైంది. రైతులు సాగుచేసిన శనగ పంటకు మద్దతు ధర అందించడానికి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై స్పష్టత కరువైంది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. శనగ పంటను నిల్వ ఉంచుకున్న రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ఏర్పాటు కోసం ఎదురు చూస్తున్నారు. పంట పెట్టుబడి కోసం చేసిన అప్పులు తిరిగి చెల్లించడానికి ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకే అమ్ముకోవాల్సి వస్తుందని కొంతమంది రైతులు వాపోతున్నారు. ఈ దశలో దేశీయంగా ఆయా రాష్ట్రాల్లో పండుతున్న పంటలను కొనుగోలుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా ఆహార ధాన్యాలను కొనుగోలు చేసి, ప్రజలకు సరసమైన ధరల్లో అందించాలి. అదేవిధంగా దిగుమతులపై పూర్తి ఆంక్షలు విధించాలి. నూనెలు, పప్పులను దిగుమతి చేసుకోవడం తక్షణం ఆపాలి. గత కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి, గ్రామీణ ప్రాంతానికి సంబంధించి మూడు పద్దులను అంటే రూ.60 వేల కోట్ల వరకు కేంద్ర ప్రభుత్వం ఖర్చు పెట్టలేదని సమాచారం.. ఈ సంవత్సరం అందుకు భిన్నంగా జరుగుతుందని ఆశించలేం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సంవత్సరం బడ్జెట్లో ధరల స్థిరీకరణ కోసం ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. కేంద్రం ఎఫ్‌సిఐ ద్వారా వివిధ రాష్ట్రాల నుంచి కొనాల్సిన కందులు, శనగలు, పెసలు, మొక్కజొన్నలు లాంటి 25 రకాల పంటలను కొనడానికి నిరాకరించింది. దేశంలోని 24 వేల స్థానిక మార్కెట్లు, 125 ప్రత్యేక మార్కెట్ల నిర్వహణను వదిలేయడం సరైనది కాదు. నిజానికి ధాన్యం సేకరణ, తిరిగి ప్రజలకు వాటిని ఆహార ధానా÷-యల రూపంలో చేరవేయడంలో పక్కా ప్రణాళిక లేకుండా పోయింది.ప్రైవేటు వ్యక్తులు కంపెనీలు, మార్కెట్లు పెట్టుకునేందుకు అనుమతించే బిల్లును గత ఫిబ్రవరిలో పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదింప చేసుకుంది. గత రెండు సంవత్సరాలుగా వరి ధాన్యం, పత్తి, మిర్చి, పొగాకు, ఉల్లిపాయలు, కోకో లాంటి పంటలను కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధరలకు కొనేవారే లేకుండా పోయారు. తక్కువ ధరలకు రైతులు అమ్ముకోవలసి వస్తున్నది. నిజానికి వ్యవసాయ విధానం సక్రమంగా ఉంటే, అనవసరపు దుబారా ఖర్చులు తగ్గించి, దేశీయంగా పంటలను ప్రోత్సహించి, ఉన్న పంటలను కొనుగోలు చేయాలి. అలాగే ప్రజలకు తక్కువ ధరలకు నిత్యాసవరాలు సరఫరా చేసే వ్యవస్థను రూపొందించాలి. దీంతో దేశంలో ఆకలి బాధతలు తగ్గడంతో పాటు, కొనుగోలు శక్తి కూడా పెరుగుతుంది. కానీ గొప్పలు చెబుతున్న బిజెపి నేతలు ఒక్కరు కూడా సమగ్ర వ్యవసాయ విధానంపై ఆలోచన చేయడం లేదు. పంటలు పండుతున్నా, సామాన్యులకు ధరలు అందడం లేదు. అలాగే ఇబ్బడి ముబ్బడిగా దిగుమతులు పెంచేస్తున్నారు. ఉన్న వ్యవసాయాన్ని నాశనం చేసే చట్టాలు చేయడం, పార్లమెంట్, అసెంబ్లీల్లో వ్యవసాయ ధరలు లేక రైతులు బాధపడుతున్నారని మొసలి కన్నీరు కార్చడం అలవాటైపోయింది. ఇకపోతే న కిలీ విత్తనాలు కూడా రైతులను నట్టేట ముంచుతున్నాయి. విత్తనాలు అమ్మిన కంపెనీలపై చర్యలు తీసుకోవడం లేదు.కంపెనీ దగ్గర కొన్న విత్తనాలు సరిగ్గా మొలవకపోయినా, తగిన దిగబడి రాకపోయినా తర్వాత వ్యవసాయ సీజన్ లోపు రైతులకు నష్టపరిహారం చెల్లించాలని 2001 విత్తన బిల్లులో ఉంది. కానీ ఈ తాజా బిల్లు ప్రకారం కంపెనీ విత్తనాలు రెండుసార్లు మొలవకపోయినా, సరైన దిగుబడులు రాకపోయినా ఆ రైతులకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించనవసరం లేదు. మూడవసారి ఆ కంపెనీ విత్తనాలు విఫలమైతే ఆ కంపెనీ ప్రభుత్వానికి ఫెనాల్టీ చెల్లించాలని బిల్లులో ఉంది కానీ రైతులకు నష్టపరిహారం చెల్లించాలని లేదు.పంటల బీమా చట్టం' కార్పొరేట్ కంపెనీలకు ధీమా కల్పిస్తున్నది కానీ రైతులకు కాదు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ఆపరేషన్ గైడ్‌లైన్స్ మాత్రం వివరంగా ఉన్నాయి. ఆచరణలో ఈ పద్దు కింద ప్రతి సంవత్సరం కేటాయించే రూ.15 వేల కోట్లలో ఐదు వేల కోట్లు కూడా రైతులకు చేరడం లేదు. రూ.10 వేల కోట్లను కార్పొరేట్ బీమా కంపెనీలు మింగేస్తున్నాయి. వాతావరణం, క్రాప్ కటింగ్ ఎక్స్‌పరిమెంటేషన్‌లో ప్రైవేట్ కంపెనీల డేటాను వాడుతున్నారు. ప్రభుత్వ వ్యవసాయ బీమా కంపెనీలు దమ్మీలుగా మిగిలిపోతున్నాయి. ప్రైవేట్ కంపెనీదే పెత్తనం, వారే దోచేస్తున్నారు.వ్యవసాయానికి సంబంధించి పురుగు మందులలో అత్యంత దోపిడి జరుగుతున్నది. 100 రూపాయల మందుని వెయ్యి రూపాయలకు, 300 రుపాయలది 3 వేలకు అమ్ముతూ వ్యాపారస్తులు అడ్డగోలుగా దోపిడీ చేస్తున్నారు. దీనికి కారణం 'నూతన పురుగు మందుల విధానం'లో ఎం.ఆర్.పి విధానం పాటించాలని లేకపోవడమే. పురుగులను చంపడానికి ఆ ద్రావకంలో ఎంత శాతం మందు ఉండాలో అది ఉండక పోయినా వ్యాపారస్థులను అడిగేవారు లేరు. ఇలాంటి సమస్యలన్నీ చర్చించాలి. ఇందుకు తగిన సమయం ఇదే. సమగ్ర వ్యవసాయ విధానం,ఎగుమతులు దిగుమతులపై చర్చించాలి. దేశీయ పంటలను పండించుకుని తినేలా వ్యవస్థీకృత పద్ధతిని తీసుకుని రావాలి. అప్పుడే దేశం ఆర్థికంగా బలపడుతుంది. మన రైతులు ఆనందంగా ఉంటారు.

## జిల్లాలో టెన్త్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**వరంగల్,మార్చి12 (ఆర్ఎన్ఎ):** వరంగల్ జిల్లాలో పదవ తరగతి పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ నెల 14 నుంచి ఏప్రిల్ 13 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి.ఈ నెల 14 లోగా విద్యార్థులను పరీక్షలకు సమాయత్తం చేసే పనిలో జిల్లా విద్యా శాఖ నిమగ్నమైంది. జిల్లాలో పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ఇప్పటికే పలుదఫాలుగా సమన్వయ సమావేశాలు నిర్వహించారు. అందుకు అనుగుణంగా విద్యాశాఖాధికారులు ఏర్పాట్లను సైతం పూర్తి చేశారు. ఈ ఏడాది జిల్లాలో 288 పాఠశాలల నుంచి మొత్తం 9,492 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. పది ఫలితాల్లో జిల్లాను ముందంజలో ఉంచేం దుకు ఇప్పటికే ప్రణాళికబద్ధమైన పటిష్టమైన చర్యలను విద్యా శాఖ చేపట్టింది. స్పెషల్ క్లాసులు, రివిజన్ క్లాసులు, నిపుణులతో విద్యార్థులకు అవగాహన తరగతులు నిర్వహిస్తోంది. జిల్లాలోని 288 పాఠశాలల నుంచి 9,492 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. ఇందులో 4,932 మంది బాలురు పరీక్షలకు హాజరు కానుండగా 4560 మంది బాలికలు పరీక్షలు రాయనున్నారు. జిల్లాలో అన్ని వసతులతో కూడిన 47 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. 47 మంది సీఎస్, 48 మంది డీవోలను, 47మంది సిట్టింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేశారు. ప్రశ్నాపత్రాల బట్వాడ కోసం ఆరుగురు రూట్ ఆఫీసర్లు, మరో ఆరుగురు అదనపు రూట్ ఆఫీసర్లను నియమించారు.

# గ్యాస్ కొరతతో హోటళ్లు మూత

### హాస్టళ్ల పరిస్థితి మరింత దారుణం... ఆర్టీసీ క్రాస్‌రోడ్ బావర్చి మూసివేత .... ప్యారడైజ్ హోటల్ కూడా అదే దుస్థితి

### బ్లాక్ విక్రయాలపై కఠిన చర్యలు తప్పవన్న అధికారులు

**హైదరాబాద్,మార్చి12(ఆర్ఎన్ఎ):** వంటగ్యాస్ కొరత హోటల్ పరిశ్రమను అతలాకుతలం చేస్తోంది. ఇక్కడ హాస్టళ్లో ఉంటూ చదువుకుంటున్న వారు తీవ్ర ఇబ్బందులకు గురయ్యె దుర్భర పరిస్థితి నెలకొంది. అలాగే హోటల పరిశ్రమపై ఆధారపడ్డ నిరుద్యోగులు కూడా ఆందోళన చెందుతున్నారు. మహానగరంలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా నిలిచిపోయింది. వంటగ్యాస్ సిలిండర్ల సమస్య పరిష్కారానికి ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కె. శ్రీనివాస్ తెలిపారు. సిలిండర్లను అధిక ధరకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయిల్ కంపెనీలకు ఆదేశాలు జారీ చేశామని, ప్రజలు ఆందోళన చెందవద్దన్నారు. నెలకు ఒక సిలిండర్ బుకింగ్ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. పశ్చిమాసియా యుద్ధం పీజీ యజమానుల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది. ఓవైపు గ్యాస్ కొరతతో నగరంలోని పలు హోటళ్లను తాత్కాలికంగా మూసేస్తుంటే, మరోవైపు హాస్టళ్ల నిర్వహణపై యజమానులు మల్లగుల్లాలు పడుతున్నారు. కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ల సరఫరా బుధవారం నుంచి నగరంలో దాదాపుగా ఆగిపోవడంతో హాస్టళ్ల నిర్వహణ కష్టంగా మారింది.గ్యాస్ వినియోగం ఎక్కువ అయ్యే దోసె, పూరీ, చపాతీ వంటకాలను తాత్కాలికంగా అన్ని హాస్టళ్లలో నిలిపివేసినట్లు సమాచారం. గ్యాస్ కొరత తీరేవరకు అన్నం, సాంబారు, కూరతో సాధారణ భోజనాన్ని మాత్రమే అందించగలమని ఐటీకారిడార్‌లోని హాస్టల్ అసోసియేషన్ ప్రతినిధులు బుధవారం ప్రకటించారు. చికెన్, కోడిగుడ్డుకూర, వేపుళ్లు వంటి అదనపు వంటలను నిలుపుదలచేస్తున్నట్లు తెలిపారు. టీ, కాఫీ లాంటివాటిని అందించలేమని వెల్లడిస్తున్నారు. గ్రేటర్ పరిధిలో మూడు, నాలుగు రోజులుగా సిలిండర్ల బుకింగ్ కావడం లేదని ప్రజలు వాపోతున్నారు. సర్వర్ డౌన్‌తో బుకింగ్ కావడం



లేదంటున్నారు. వాట్సాప్ ద్వారా బుక్ చేసుకునే అవకాశం ఉన్నా కావడం లేదంటున్నారు.ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని బావర్చి హోటల్‌ను బుధవారం మూసేశారు. గ్యాస్ సిలిండర్ల కొరత కారణంగానే మూసేసిన్నట్లుగా తెలిసింది. ప్రముఖ ప్యారడైజ్ హోటల్స్ అన్ని బ్రాంచీలలో టీ అమ్మకాలను నిలిపివేశారు. ఐటీసీ సంస్థ కూడా వివిధ ప్రాంతాల్లో గల సంస్థ హోటల్స్‌లో గ్యాస్ కొరత కారణంగా లంచ్, డిన్నర్ ఉండదని ప్రకటించింది. ఒకవేళ దొరికినా కొన్ని ప్రాంతాల్లో రూ. 4 వేలకు, మరికొన్ని ప్రాంతాల్లో రూ. 3,500కు విక్రయిస్తున్నారు. 19 కిలోల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర సాధారణంగా రూ.2105ల వరకు ఉంది. బుధవారం నుంచి కమర్షియల్ సిలిండర్ల సరఫరా పూర్తిగా బంద్ అయింది. పాతబస్తీలోని పలు ప్రాంతాల్లో కూడా కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరాను నిలిపివేశారు. నగరంలోని పలు ప్రాంతాల్లో ఇదే తరహా పరిస్థితులు నెలకొన్నాయి. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా లేకపోవడం, మార్కెట్‌లో అధిక ధర ఉండడంతో కొనుగోలు చేయలేక పలు హోటల్స్ మూత పడుతున్నాయి. సిలిండర్ కొరతతో హోటల్స్ మూసేస్తున్నట్లు యజమానులు ప్రకటించారు. అవసరమైతే అవసరమైతే కట్టెల పొయ్యి మీద వంట చేస్తామని చెప్పారు. ఇక పలు ప్రాంతాల్లో టిఫిన్ సెంటర్‌లో కమర్షియల్ సిలిండర్ సరఫరా లేకపోవడంతో హోటల్ మూసివేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. టిఫిన్ సెంటర్ బందు చేసుకోవాల్సి వస్తదేమోనని ఆందోళన చెందారు. అఫ్జల్‌గంజ్, బేగంబజార్‌లో కొన్ని టిఫిన్ సెంటర్లలో గ్యాస్ లేకపోవడంతో మూసేస్తున్నారు. వేల రూపాయలు పెట్టి సిలిండర్ కొనుగోలు చేసి వ్యాపారం ఎలా చేస్తామని చిన్న హోటళ్లు, టిఫిన్ సెంటర్ల నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ కొరతతో పలు ప్రాంతాల్లో బిర్యానీ సెంటర్లు మూతపడ్డాయి. పలు ప్రాంతాల్లో వాణిజ్య అవసరాలకు డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వినియోగిస్తున్నారు. కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు దొరక్కపోవడంతో టీ షాపులు, బండి వ్యాపారులు, టిఫిన్ సెంటర్ల నిర్వహకులు డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వాడుతున్నారు. కొందరూ గృహ వినియోగదారులు 14కిలోల గ్యాస్ సిలిండర్‌ను రూ.1800ల వరకు అమ్ముతున్నారు. గ్యాస్ సిలిండర్ల కొరతతో హోటళ్లు మూతపడుతున్నాయి. గృహావసరాల సిలిండర్ల సరఫరా తగ్గింది. దీంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అయితే రూ.5 భోజనానికి ఇబ్బంది ఉండదని జీహెచ్ఎంసీ వర్గాలు చెబుతున్నాయి.విద్యుత్‌తో నడిచే యంత్రాలతో భోజనం తయారు చేస్తున్న దృష్ట్యా గ్యాస్ కొరత ప్రభావం తయారీపై ఉండబోదని జీహెచ్ఎంసీ అధికారి ఒకరు తెలిపారు. సిలిండర్లకు ప్రత్యామ్నాయ మర్గాలను నిర్వాహకులు అన్వేషిస్తున్నారని అమీర్‌పేట హాస్టళ్ల అసోసియేషన్ అధ్యక్షుడు రాజారావు చెబుతున్నారు. బుధవారం అమీర్‌పేట ప్రాంతంలోని హాస్టల్ నిర్వాహకులు 120కుపైగా ఎలక్ట్రికల్ స్టౌలు కొనుగోలు చేసినట్లు సమాచారం. కొందరు కట్టెల పొయ్యి ఏర్పాటుచేసుకున్నారని దుర్గానగర్ హాస్టళ్ల అసోసియేషన్ అధ్యక్షుడు రాజశేఖర్ చెప్పారు. గ్యాస్ కొరత నేపథ్యంలో హాస్టళ్ల యజమానులంతా ఒక్కటయ్యారు. నిర్వహణ విషయంలో తాత్కాలిక నిబంధనలు రూపొందించి అమలుచేస్తున్నారు. విద్యా, ఉద్యోగ అవకాశాల కోసం నగరానికి వచ్చిన యువతకు ఆశ్రయమిచ్చే పేయింగ్ గెస్ట్ హాస్టళ్ల నిర్వహణ ఇప్పుడు మరింత భారంగా మారింది. మహారాష్ట్ర, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి కోర్సులు నేర్చుకోడానికి వచ్చే విద్యార్థుల సంఖ్య ఏడాదిగా బాగా తగ్గింది. దాంతో ప్రైవేటు హాస్టళ్ల వ్యాపారం మందకొండిగా నడుస్తోంది. గ్యాస్ కొరత మమ్మల్ని మరింత నష్టాల్లోకి నెడుతుంది. ప్రత్యామ్నాయ మార్గాలను వెతుకుతున్నాం. హాస్టల్‌లో ఉంటున్నవారికి అన్నం, కూర, సాంబారైనా వడ్డించడానికి ప్రత్నిస్తున్నాం అంటున్నారు.

# ముందస్తు ఆరోగ్య రక్షణకు యోగా కీలకం

### కేంద్ర ఆయుష్ శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత), కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ప్రతాపరావు జాదవ్



**విజయవాడ, మార్చి12 (పిఐబి):** గత దశాబ్ద కాలంలో, యోగా కేవలం ఒక సాంప్రదాయ ఆరోగ్య పద్ధతిగా మాత్రమే కాక, శాస్త్రీయ ఆధారాలతో కూడిన ఆరోగ్య మార్గంగా గుర్తింపు పొందింది. శాస్త్రీయ పరిశోధనలు, డిజిటల్ ఆవిష్కరణలు, అంతర్జాతీయ సహకారం ద్వారా యోగాను కేవలం భారతీయ సాంస్కృతిక వారసత్వంగానే కాదు, ప్రజారోగ్యంలో ఒక శక్తివంతమైన సాధనంగా అర్థం చేసుకుంటున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ యొక్క సంప్రదాయ వైద్య (యోగా) సహకార కేంద్రంగా 2025--2029 కాలానికి మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యోగా తిరిగి ఎంపికైంది. ఇది యోగా పరిశోధనలో భారత నాయకత్వాన్ని బలపరుస్తోంది. అంటు వ్యాధులు కాని వ్యాధుల నివారణలో యోగా పాత్రను శాస్త్రీయంగా నిరూపించడంలో ఈ సంస్థ కీలకంగా వ్యవహరిస్తోంది. ఆయుష్ మంత్రిత్వ శాఖ, ఎయిమ్స్ దిల్లీ వంటి ప్రముఖ సంస్థలతో కలిసి మధుమేహం, ఊబకాయం, మానసిక ఒత్తిడి వంటి సమస్యలపై సాంకేతిక మార్గదర్శకాలను ఈ కేంద్రం రూపొందిస్తోంది.మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యోగా తన పరిశోధనా ల్యాబొరేటరీల ద్వారా యోగా వల్ల కలిగే శారీరక, రసాయన, మానసిక మార్పులను అధ్యయనం చేస్తోంది. వృద్ధాప్యంపై యోగా ప్రభావం, జీవనశైలి వ్యాధుల నియంత్రణపై పరిశోధనలు జరుగుతున్నాయి. ఇది సాంప్రదాయ జ్ఞానాన్ని ఆధునిక విజ్ఞానంతో అనుసంధానించే ప్రయత్నం. డిజిటల్ వేదికలు యోగాను సామాన్యులకు మరింత చేరువ చేశాయి. మొబైల్ యాప్, ప్రోటోకాల్ వంటివి ఇందుకు ఉదాహరణలు. డబ్ల్యూహెచ్ఓ సహకారంతో రూపొందించిన యాప్‌ను ఇప్పటికే 1.1 లక్షల మందికి పైగా డౌన్‌లోడ్ చేసుకున్నారు. అలాగే, పనివేళల్లో 5-10 నిమిషాల పాటు చేసే (యోగా బ్రేక్) కార్యక్రమం ద్వారా 33 లక్షల మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగులు ప్రయోజనం పొందారు. పరిశోధనల ప్రకారం, క్రమం తప్పకుండా్-దీతీమ్షుని ప్రాక్టీస్ చేయడం వల్ల కొన్ని వారాల్లోనే ఒత్తిడి 40 శాతం వరకు తగ్గుతున్నట్లు తేలింది. ఇది మానసిక చురుకుదనాన్ని, భావోద్వేగ స్థిరత్వాన్ని పెంచడమే కాకుండా, శరీరంలోని కార్టిసాల్ వంటి హార్మోన్ల స్థాయిల్లో సానుకూల మార్పులను తెస్తుంది. మెడ, భుజాలు, నడుము నొప్పి తగ్గడం, శ్వాస సామర్థ్యం పెరగడం వంటి శారీరక ప్రయోజనాలు కూడా కనిపిస్తున్నాయి.యోగా కేవలం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా, ప్రజారోగ్యం, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలకు కూడా ఒక మార్గంగా మారుతోంది. సంప్రదాయాన్ని సాంకేతికతతో జోడించడం ద్వారా 'గ్లోబల్ యోగా క్రాంతి'లో భారతదేశం ప్రపంచ నాయకుడిగా ఎదుగుతోంది.జూన్ 21న రానున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి మార్చి 13 నుంచి 100 రోజుల కౌంట్‌డౌన్ ప్రారంభమవుతుంది. ఈ వంద రోజులను మన దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవడానికి ఒక ప్రేరణగా తీసుకుందాం. యోగాను జీవితంలో ఒక భాగంగా మార్చుకోవడం ద్వారా మనం వ్యక్తిగత ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడమే కాకుండా, సామాజిక సామరస్యానికి, ప్రపంచ సంక్షేమానికి బాటలు వేయవచ్చు.

## నిజామాబాద్ జిల్లాలో దారుణ హత్య

- కాంగ్రెస్ నేతను హతమార్చిన సమీప బంధువు
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు

**నిజామాబాద్, మార్చి12 (ఆర్ఎన్ఎ):** నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఇందల్వాయి మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపీ గురువారం దారుణ హత్యకు గురయ్యారు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లాలోనే కాకుండా తెలంగాణ రాజకీయ వర్గాల్లో కూడా తీవ్ర చర్చకు దారితీసింది. కుటుంబ రాజకీయ విభేదాలు ఈ హత్యకు కారణంగా తెలుస్తోంది. ముఖ్యంగా గ్రామస్థాయి రాజకీయాల్లో పెరిగిన విభేదాలు చివరకు రక్తపాతం వరకు వెళ్లినట్లు సమాచారం. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలంలో ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. కాంగ్రెస్‌లో కీలక నేతగా గుర్తింపు పొందిన ఇమ్మడి గోపీపై ఆయనకు బంధువైన సతీశ్ దాడి చేశాడు. ముందుగా కారుతో గుద్ది, అనంతరం కత్తితో దాడి చేసి గోపీని హత్య చేసినట్లు పోలీసులు చెబుతున్నారు. ఈ దాడిలో తీవ్ర గాయాల కారణంగా గోపీ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన అనంతరం సతీశ్ నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకుని విచారణ ప్రారంభించారు. సతీశ్, ఇమ్మడి గోపీకి వరుసకు మేనల్లుడు. ఒకే కుటుంబానికి చెందిన వారైనా, గ్రామ రాజకీయాల్లో ఏర్పడిన విభేదాలు వారిద్దరి మధ్య తీవ్ర శత్రుత్వంగా మారాయి. గ్రామంలో రాజకీయంగా ఇద్దరూ ప్రభావం చూపే స్థాయిలో ఉండటంతో, కాలక్రమేణా వీరి మధ్య విభేదాలు పెరిగాయి. ముఖ్యంగా గ్రామ సర్పంచ్ ఎన్నికల తర్వాత ఈ విభేదాలు మరింత తీవ్రమయ్యాయని స్థానికులు చెబుతున్నారు. గత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గౌరవరం గ్రామంలో సర్పంచ్ పదవికి ఇమ్మడి గోపీ భార్య పోటీ చేసి విజయం సాధించారు. అదే ఎన్నికల్లో సతీశ్ భార్య కూడా సర్పంచ్ పదవికి పోటీ చేశారు. అయితే ఆ ఎన్నికల్లో ఆయన భార్య ఓడిపోయారు. అప్పటి నుంచి రెండు కుటుంబాల మధ్య రాజకీయంగా తీవ్రమైన విభేదాలు మొదలయ్యాయి. గ్రామ రాజకీయాల్లో ఆధిపత్యం కోసం ఇరువర్గాల మధ్య తరచూ గొడవలు జరిగేవని తెలుస్తోంది. సర్పంచ్ ఎన్నికల ఫలితాల తర్వాత పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. చిన్న చిన్న విషయాలపై కూడా ఇరువర్గాల మధ్య తగాదాలు జరిగేవని సమాచారం. ఇమ్మడి గోపీ హత్యతో గౌరవరం గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

# రైతులను బలహీనం చేసేలా చట్టాలు


### కౌలు రైతులను విస్మరిస్తున్న పాలకులు... వ్యవసాయరంగం మరింత సంక్షోభంలోకి నెట్టే చర్యలు

**అమరావతి,మార్చి12(ఆర్ఎన్ఎ):** పేద రైతు, కౌలు రైతు కేంద్రంగా ఉన్న వ్యవసాయాన్ని చట్టాల ద్వారా కార్పొరేట్లకు కట్టబెట్టడానికి మార్గం సిద్ధం చేస్తున్నారనేది స్పష్టంగా తెలుస్తుంది. వ్యవసాయ సంక్షోభం, యువరైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయేగాని తరగడం లేదు. అందుకుగల కారణాలను, పరిష్కారాలను కనిపెట్టడంలో ప్రభుత్వం వైపు నుండి వైఫల్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నది. చంద్రబాబు నాయుడు రాష్ట్ర అసెంబ్లీలో 'డిజిటల్ అగ్రికల్చరల్ మిషన్' పత్రాన్ని ప్రవేశ పెట్టినప్పుడు కొన్ని ముఖ్యాంశాలను ప్రస్తావించారు. స్వర్ణాంధ్ర 2047 సాధించే సమయానికి వ్యవసాయరంగంపై ఆధారపడే జనాభా 60 శాతం నుండి 10 శాతానికి పడిపోతుందని అంచనా వేస్తున్నారు. నేడున్న వ్యవసాయ భూములు కూడా 30 శాతం చాలవని అంటున్నారు.. మిగతాది అవసరం లేదన్న ధోరణి కనిపిస్తోంది. అంటే ఆ భూములను ఎవరికైనా అమ్ముకోవచ్చన్న ధోరణి కనిపిస్తోంది. వ్యవసాయ రంగంలో మిగిలిపోయే మిగతా 50 శాతం జనాభాను పట్టణాలకు తరలించి వారిని చీప్ లేబర్‌గా వాడుకోవచ్చన్న దుర్మార్గ ఆలోచన కూడా ఇందులో ఇమిడి ఉంది. కేంద్ర ప్రభుత్వం సైతం ఈ సంవత్సరం 100 లక్షల ఎకరాలను అమ్మకానికి సిద్ధం చేసింది. నూతన నీటి విధానం' ప్రకారం కాలువలకు, పొలాలకు మీటర్లు



పెట్టి నీటి వాడకాన్నిబట్టి రైతుల నుండి చార్జీలు వసూలు చేస్తారు. పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణానికి కంపెనీల నుంచి పెట్టుబడులు ఆహ్వానిస్తారు. ఈ విధానం పేద రైతులకు వ్యతిరేకమైనదిగా గుర్తించాలి. అప్పుడు సాగునీరు చాలా ఖరీదైనదిగా మారుతుంది. ఇకపోతే విత్తన బిల్లు 2025' చూస్తే రైతులకు ఆందోళన కలుగుతుంది. విద్యుత్ సవరణ చట్టం 2025' ప్రకారం మొత్తం విద్యుత్ వ్యవస్థను ప్రైవేటీకరించడం ప్రధానాంశం. ఐదు సంవత్సరాలలో క్రాస్ సబ్సిడీని రద్దు చేయాలనేది మరో కీలకాంశం. ఇది మెట్ట ప్రాంతాలలో, గిరిజన ఏరియాలో, వెనుకబడ్డ ప్రాంతాలలో చిన్న రైతుల పంపుసెట్లు, లిఫ్ట్‌ల వ్యవసాయాన్ని బాగా దెబ్బతీస్తుంది. ఎరువుల విధానం 2025' ప్రకారం ఎరువులపై ప్రభుత్వ నియంత్రణ తొలగించారు. సకాలంలో రైతులకు అందక పోయినా, ఉండాల్సిన నాణ్యత లేకపోయినా, ధర పద్ధతులలో తేడాలున్నా ప్రభుత్వ యంత్రాంగానికి బాధ్యత లేదు. ఇప్పుడు ఈ విధానంలో అదనంగా నానో లిక్విడ్ యూరియాను ప్రవేశ పెట్టింది. దాంట్లో నత్రజని 45 శాతం నుంచి 4 శాతానికి తగ్గుతుంది. యూరియాపై ప్రభుత్వ సబ్సిడీ మొత్తం తగ్గించి నగదు బదిలీ పథకం పెట్టాలని కేంద్రం రాష్ట్రాలను కోరుతోంది. నానో యూరియా తీసుకున్న రాష్ట్రంలో బస్తాకు రూ.800 సబ్సిడీ ఇస్తానని ప్రకటించింది. ప్రకృతి విపత్తుల చట్టం 25, సెక్షన్ 12లో బాధితులను ఆదుకోవడానికి వున్న సూచనలు తొలగించారు. సెక్షన్ 13లో పంటలు కోల్పోయిన రైతులకు చెందిన రుణాలు వాయిదా వేసి తిరిగి పంట రుణాలు రీషెడ్యూల్ చేసే చాప్టర్‌ను తొలగించారు. ఇరవై నెలల్లో ఇన్ని చట్టాలు చేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయానికి గుండెకాయ లాంటి కౌలు రైతులకు ప్రభుత్వ వ్యవసాయ పథకాలు అందించే చట్టం చేయకపోవడం దారుణం.

# ఎండలో బయలుదేరే ముందూ పుచ్చకాయ ముక్కలు తిన్నారంటే..





ప్రపంచవ్యాప్తంగా దొరికే పుచ్చకాయలు వేసవితాపాన్ని తీర్చుకోవడానికి బాగా పనికొస్తాయి. ఏ వేళలోనైనా తీసుకోవడానికి అనువుగా ఉంటాయి. పుచ్చకాయలు దాదాపు సంవత్సరమంతా దొరికేవే అయినా, వేసవిలో వీటి వినియోగం చాలా ఎక్కువగా ఉంటుంది. ఎండలో బయలుదేరే ముందు కాసిని పుచ్చకాయ ముక్కలు తిన్నట్లయితే వడదెబ్బ నుంచి రక్షణగా ఉంటుంది.పుచ్చకాయల వల్ల కలిగే ఇతర ప్రయోజనాలు

ఎండ వల్ల కమిలిపోయిన చర్మానికి పుచ్చకాయ గుజ్జు పట్టిస్తే త్వరగా మానుతుంది.

మిగిలిన పండ్ల కంటే పుచ్చకాయల్లో నీటిశాతం చాలా ఎక్కువ కాబట్టి, బరువు తగ్గాలనుకునే వారికి చక్కని ఫలహారంగా పనికొస్తాయి.

పుచ్చకాయల్లో పుష్కలంగా ఉండే బీటాకెరోటిన్లు కంటిచూపు సమస్యలను నివారిస్తాయి.ఇందులోని విటమిన్లు, ఖనిజలవణాలు రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయి.

పుచ్చకాయ ముక్కలను తీసుకున్నా, పుచ్చకాయ రసాన్ని తీసుకున్నా మంచిదే.


## అందం





## బరువు తగ్గాలా..?

# ఈ చిట్కాలు పాటించండి..!



చాలా మంది కొంచెం లావు అయితే చాలు అయ్యో చాలా లావు అయిపోయామని హైరానా పడిపోతుంటారు. శరీరం నాజుగ్గా ఉంచుకోవడం కోసం కొంత మంది ప్రయత్నిస్తే.. మరి కొంతమంది ఆరోగ్యం కోసమంటారు. ఇంకొంత మంది సెక్సీగా కనబడటానికి అంటుంటారు. వయసుకు మించిన బరువు ఉండటం మన ఆరోగ్యానికి హానికరం. ఇందుకోసం తిండి మానేస్తుంటారు. డైటింగ్ చేస్తుంటారు. ఫలితంగా ఆరోగ్యాన్ని చెడగొట్టుకుంటారు. డైటింగ్ చేయకుండా, తిండి మానేయకుండా శరీరం బరువు తగ్గాలంటే ఈ చిట్కాలు పాటించండి.

ఆహారంలో ఉప్పు, చక్కెరను వీలైనంత తక్కువగా వాడేలా చూసుకోవాలి. ఇది శరీరం బరువు కోల్పోయే ప్రక్రియను సులభతరం చేస్తుంది. మార్పులు కూడా త్వరగా కనిపిస్తాయి. ఎక్కువ ఉప్పు తీసుకోవడం వల్ల శరీరంలో నీరు నిలుపుకునే సమస్య ఏర్పడి శరీరంలో వాపు సమస్య వస్తుంది. ధాన్యాల కన్నా చక్కెరలు మన శరీరంలో కొవ్వును ఐదు రెట్లు వేగంగా పెంచుతుందని పరిశోధనలు చెప్తున్నాయి. అందుకని ఉప్పు, చక్కెరలు తగ్గించడం ద్వారా శరీరం బరువును తగ్గించుకోవచ్చు.



నీరు దివ్యౌషధం. ఎంత ఎక్కువగా నీరు తాగితే అంత ఆరోగ్యంగా ఉంటాం. సాధారణంగా డ్రింక్స్ అంటే మనలో చాలా మంది ఎక్కువగా పంచదార కలపిన జ్యూసులు, సోడా, ఎనర్జీ డ్రింక్స్ తాగడంపై ఆధారపడతారు. దాంతో శరీరంలో అదనంగా మరి కొంత కొవ్వు ఏర్పడు తుంది. అలా కాకుండా నీళ్ళను ఎక్కువగా తాగడం అలవాటు చేసుకోవాలి. నీళ్లు తాగడం వల్ల సైడ్ ఎఫెక్ట్సు ఉండవు. రక్తంలోని సోడియం నిల్వాలు పల్చ బడతాయి. అయితే, ఒకేసారి ఎక్కువగా తాగకుండా.. కొంచెం కొంచం తాగుతూ ఉండాలి.సరైన ఆహారాన్ని సరైన సమయానికి తినడం కూడా మనకు ఆరోగ్యాన్ని తెచ్చిపెడుతుంది. తినే సమయాన్ని సరిచేయడం ద్వారా ఆ సమయంలో ఆకలిని నియంత్రించగలుగుతాం. తినే సమయాలను నిర్ణయించకపోతే ఏదైనా తినడం అలవాటు అవుతుంది. దీనివల్ల కొవ్వు పెరుగుతుంది. అలాకాకుండా నిత్యం ఒకే సమయానికి తినడం అలవాటు చేసుకోవాలి. ప్లేట్‌లో సమతుల్య ఆహారం ఉండేలా చూడాలి. నిత్యం పండ్లు తినడం చాలా మంచిది. కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉండే ఆహారాలను తినడం వల్ల ఆకలి వేయకుండా శరీరం బరువు తగ్గించుకోవచ్చు.ఇక నిద్ర కూడా మన శరీరం బరువును నియంత్రించడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. నిద్ర లేకపోవడం ఊబకాయానికి దారితీస్తుంది. అలాగే దినచర్యను పాడు చేస్తుంది. నిద్ర లేకపోవడం వల్ల శరీరంలో బరువును నియంత్రించే లెప్టిన్ అనే హార్మోన్ స్థాయి తగ్గుతుంది. ఊబకాయం వేగంగా పెరుగు తుంది. అందుకని ప్రతిరోజూ 6 నుంచి 7 గంటల నిద్ర ఉండేలా చూసుకోవాలి.



శరీరం బరువు తగ్గించు కోవడంలో వ్యాయామానికి పెద్ద పాత్ర ఉన్నది. అందుకని వ్యాయమం చేయడాన్ని మిస్సవ్వద్దు. రన్నింగ్, జాగింగ్, స్కిప్పింగ్ వంటి వ్యాయామాలు.. శరీరం బరువు తగ్గించడంలో కీలకంగా పనిచేస్తాయి. ప్రభావం కూడా చాలా వేగంగా ఉండి ఎక్కువ కాలం ఉంటుంది. దుమ్ము దులపడం, కడగడం, తోట పని చేయడం, నీళ్లు నింపడం వంటి ఇంటి పనులను చేయడం ద్వారా చాలా క్యాలరీలు కరిగించుకోవచ్చు.

# దోచుకో.. పంచుకో.. తినుకో..

## నినాదం వైసీపీ పేటెంట్

### మాజీ మంత్రి దేవినేని ఉమా ఎద్దేవా




**అమరావతి,మార్చి12(ఆర్ఎన్ఎ):** వైసీపీ నేతలపై టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు నిప్పులు చెరిగారు. బుధవారం రాజధాని అమరావతిలో దేవినేని ఉమా మాట్లాడుతూ.. దోచుకో.. పంచుకో.. తినుకో.. ఆ నినాదం వైసీపీ పేటెంట్ హక్కు అని స్పష్టం చేశారు. ఐదేళ్ళు ఆర్థిక విధ్వంసానికి పాల్పడి ఇప్పుడు కాగ్ నివేదకను వక్రీకరించి ప్రజలను మభ్యపెట్టే పనులు చేస్తున్నారంటూ వైసీపీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ శ్రీరంగ నీతులు చెప్పి.. ఢిల్లీలో తెల్లజెండా ఎత్తుతున్నారంటూ ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంతో పోల్చితే దాదాపు 45 శాతం వరకు సంక్షేమ పథకాలకు కూటమి ప్రభుత్వం అదనంగా ఖర్చు చేస్తుందని వివరించారు. అభివృద్ధి - సంక్షేమంతో రాష్ట్రంలో కేంద్రంలో డబుల్ ఇంజన్ సర్కార్.. బు÷-లలెట్ వేగంతో నడుస్తుందని పేర్కొన్నారు. పరదాలు కట్టుకొని పరిపాలన చేయడం చేతగాక 11 సీట్లకు పరిమితమయ్యారంటూ వైసీపీ నేతలను ఎద్దేవా చేశారు. అన్న క్యాంటీన్, తల్లికి వందనం, ఉచిత బస్సు, గ్యాస్ సిలిండర్, అన్నదాత సుఖీభవ పథకాలతో కూటమి ప్రభుత్వం అగ్రస్థానం కల్పించిందని పేర్కొన్నారు. రూ. లక్షల కోట్లు అప్పులు చేసి, రూ. వేల కోట్ల పెండింగ్ బిల్లులు వదిలి నేడు రాష్ట్ర ఖజానా, మినిమమ్ బ్యాలెన్స్ గురించి మాట్లాడటం సిగ్గు చేటు అని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు విజన్ చూసి ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు వస్తున్నాయని సీనియర్ నేత దేవినేని ఉమా చెప్పారు.

# స్పీకర్ తీర్పు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు

### ఫిరాయంపు ఎమ్మెల్యేల తీర్పుపై లక్ష్మణ్

**న్యూఢిల్లీ,మార్చి12(ఆర్ఎన్ఎ):** పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసులో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని బీజేపీ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ అభివర్ణించారు. ఇది చీకటి రోజు అని పేర్కొన్నారు. బుధవారం పార్టీ ఫిరాయింపులకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు దానం, కడియం శ్రీహరిల పిటిషన్లను స్పీకర్ గడ్డం ప్రసాద్ బుధవారం విచారించారు అనంతరం ఆ పిటిషన్లను ఆయన కొట్టేశారు. ఈ వ్యవహారంపై బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్ న్యూఢిల్లీలో స్పందించారు. ఈ వ్యవహారం సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందన్నారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ మారిన ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు సైతం ఇచ్చారని గుర్తు చేశారు. పార్టీ ఫిరాయింపులకు నిర్వచనం ఏమిటంటూ సందేహం వ్యక్తం చేశారు. ఒకరు ఎంపీగా పోటీ చేశారని.. ఇంకొకరు ఎన్నికల్లో ప్రచారం చేశారని గుర్తు చేశారు. గతంలో నైతిక విలువలతో అటల్ బీహార్ వాజపేయి రాజీనామా చేసి, ప్రజల్లోకి వెళ్లి ఎన్నికల్లో గెలిచారని సోదాహరణగా వివరించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు క్లీన్ చిట్ ఇవ్వడం తెలంగాణ రాష్ట్రానికి మచ్చ అని అభిప్రాయపడ్డారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ హోల్‌సేల్‌గా.. నేడు కాంగ్రెస్ పార్టీ రిటైల్‌గా వ్యవహరించిందని వ్యంగ్యంగా అన్నారు. రాహుల్ గాంధీకి ప్రజాస్వామ్యం పట్ల విశ్వాసం ఉంటే.. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వ విధానంపై స్పందించాలని అభిప్రాయపడ్డారు. శాసనసభ స్పీకర్ వ్యవస్థకు మచ్చ తెచ్చే విధంగా వ్యవహరించారని విమర్శించారు. దేశానికి తలవంపులు తెచ్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీరు ఉందన్నారు. ఇంత గుడ్డిగా వ్యవహరించడం దేని కోసమని సందేహం వ్యక్తం చేశారు. రక్షకులు భక్షకులుగా మారారంటూ బీజేపీ ఎంపీ కె. లక్ష్మణ్ ధ్వజమెత్తారు.

# మార్చి నెల నుంచే రైతు భరోసా నిధుల జమ

### మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రకటన

**మంచిర్యాల,మార్చి12(ఆర్ఎన్ఎ):** తెలంగాణ రాష్ట్రంలో రైతు భరోసా కోసం ఎదురు చూస్తున్న రైతులకు శుభవార్త .మార్చి నెల నుంచే రైతు భరోసా నిధులను జమ చేయనున్నట్లు రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రకటించారు. మంచిర్యాల జిల్లా చెన్నూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొంటూ.. మొత్తం 9 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు మంత్రి వివరించారు. దీనిని రెండు విడతల్లో పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. మార్చి నెలాఖరులోగా రూ. 4,500 కోట్లు.. మిగిలిన నిధులను ఏప్రిల్ నెలలో జమ చేస్తామన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని.. సన్న వడ్లు పండించే 90 శాతం రైతులకు ప్రభుత్వం బోనస్ అందిస్తోందని తెలిపారు. ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఐకేపీ, డీసీఎంఎస్ కేంద్రాలను పర్యవేక్షించాల్సిన బాధ్యత మార్కెట్ కమిటీలపై ఉందన్నారు.గత ప్రభుత్వ తీరును విమర్శిస్తూ.. కమిషన్ల కోసమే ప్రాణహిత-చేవేళ్ల ప్రాజెక్టును పక్కనపెట్టి కాళేశ్వరాన్ని తెరపైకి తెచ్చారని మంత్రి మండిపడ్డారు. కాళేశ్వరం బ్యాక్ వాటర్ వల్ల స్థానిక రైతులు పంట నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కాకా వెంకటస్వామి హయాంలోనే ప్రాణహిత ప్రాజెక్టు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 11 వేల కోట్లు ఖర్చు చేసిందని ఆయన గుర్తు చేశారు. చెన్నూరు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మహేశ్ ప్రసాద్ తివారీ, వైస్ చైర్మన్‌గా పాపిరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. నూతన కార్యవర్గం రైతుల ప్రయోజనాల కోసం అంకితభావంతో పనిచేయాలని మంత్రి సూచించారు.మొత్తం రైతుల ఖాతాల్లో రూ.9 వేల కోట్లు జమ చేస్తామని చెప్పారు. మంచిర్యాల జిల్లా చెన్నూరు వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చైర్మన్ గా మహేశ్ ప్రసాద్ తివారీ, వైస్ చైర్మన్ పాపిరెడ్డి, మరికొందరు డైరెక్టర్లుగా ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రెండు నెలల్లో మొత్తం రైతు భరోసా ఇవ్వనున్నట్లు వి వరించారు.

# తెలంగాణ రూపురేఖలు మార్చేలా రవాణా, వైద్యరంగం అభివృద్ధి

'రోడ్ సెక్టార్ పాలసీ-2047' లక్ష్యంగా కీలక ఆదేశాలు... అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రవాణా వ్యవస్థ
ట్రాఫిక్ ఫ్రీ నగరంగా హైదరాబాద్ అభివృద్ధి... హైదరాబాద్ నుంచి రోడ్డు కనెక్టివిటీ పెంచాలి
రోడ్ల విస్తరణ పనులు త్వరగా చేపట్టాలి... రాష్ట్రంలోని ప్రధాన జిల్లా కేంద్రాలన్నింటికీ ఒక రింగ్ రోడ్డు
నిర్మాణంలో ఉన్న ఆస్పత్రులను త్వరగా పూర్తి... అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశం



**హైదరాబాద్,మార్చి12(ఆర్ఎన్ఎ):** తెలంగాణ రాష్ట్ర రూపురేఖలను మార్చే విధంగా, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా రవాణా, వైద్య రంగాల్లో భారీ మార్పులకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో 'రోడ్ సెక్టార్ పాలసీ-2047' లక్ష్యంగా కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో రవాణా వ్యవస్థను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరం నుంచి రాష్ట్రంలోని ఏ ప్రాంతానికైనా నిర్ణీత సమయంలో చేరుకునేలా రోడ్ల నెట్ వర్క్ ను అభివృద్ధి చేయాలని అన్నారు. నగరంలో పెరుగుతున్న వాహనాల సంఖ్యతో వీపరీతమైన ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. ట్రాఫిక్ కష్టాల నుంచి విముక్తి చేయడానికి కనెక్టివిటీ రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్య ఇవ్వాలని ఆదేశించారు. ఇప్పటికే గుర్తించిన ప్రాంతాలలో పనులను తక్షణమే ప్రారంభించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలోని ప్రధాన జిల్లా కేంద్రాలన్నింటికీ ఒక రింగ్ రోడ్డు నిర్మించి, వాటిని జాతీయ రహదారులతో అనుసంధానించాలని సీఎం తెలిపారు. దీని వల్ల జిల్లాల ఆర్థికాభివృద్ధి వేగవంతం అవుతుందని ఆయన ఆకాంక్షించారు. రోడ్ల అభివృద్ధి పనుల్లో భూ సేకరణ వంటి అడ్డంకులు కలగకుండా జిహెచ్ఎంసి, రెవెన్యూ విభాగాల మధ్య పూర్తి సమన్వయం ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. రోడ్ సెక్టార్ పాలసీ-2047 కు అనుగుణంగా రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధికి సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సమీక్షా సమావేశంలో అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ నగరం నుంచి రాష్ట్రంలో ఎక్కడికైనా నిర్ణీత సమయంలో చేరుకునేలా రోడ్ల అభివృద్ధి జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దడానికి కనెక్టివిటీ రోడ్ల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలను గుర్తించాలన్నారు. ఇప్పటికే గుర్తించిన ఏరియాలలో రోడ్ల అభివృద్ధి పనులు మొదలు పెట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సిఎం అన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలు తలెత్తకుండా స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్లాలని, దీనిపై సాధ్యాసాధ్యాలు నిశితంగా అధ్యయనం చేయాలని సమీక్షా సమావేశంలో అధికారులను ఆదేశించారు. ఇక పేద ప్రజలకు అత్యాధునిక వైద్యం చేరువ చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న అన్ని టీచింగ్ హాస్పిటల్స్, పెద్ద ఆసుపత్రుల పనులను సత్వరమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మౌలిక సదుపాయాలను మెరుగు పరిచి, పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చూడాలని స్పష్టం చేశారు. పేదలకు మరింత మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి తెచ్చేందుకు వీలుగా హాస్పిటల్స్ భవనాల నిర్మాణం వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ మేరకు సమీక్షలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక మహిళలకు ఆరోగ్య పరీక్షలు

### ఉమెన్ వెల్‌నెస్ ప్రొఫైలింగ్ ప్రోగ్రామ్ అమలు... ఇందులో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

### అధికారులతో మంత్రి దామోదర సమీక్ష



**హైదరాబాద్, మార్చి 12 (ఆర్ఎన్ఎ):** రాష్ట్రవ్యాప్తంగా స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉమెన్ వెల్‌నెస్ ప్రొఫైలింగ్ ప్రోగ్రామ్ అమలులో అలసత్వం వహించవద్దని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ఈ నెల 8వ తేదీన ప్రారంభమైన ఈ బృహత్తర కార్యక్రమ పురోగతి, అమలు తీరుపై బుధవారం ఆయన సెక్రటేరియట్ నుంచి ఆరోగ్యశాఖ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సెక్రటేరియట్ నుంచి ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా జడ్ చొంగ్తూ, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్, డాక్టర్ సంగీత సత్యనారాయణ, ఆరోగ్యశ్రీ సీఈఓ ఉదయ్ కుమార్ పాల్గొనగా.. సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ సహా అన్ని జిల్లాల డీఎంహెచ్‌వోలు, ఇతర ఉన్నతాధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.. టెస్టుల కోసం గ్రామాల నుంచి మహిళలను హాస్పిటల్స్‌కు తీసుకురావడానికి, పరీక్షల అనంతరం వారిని తిరిగి సురక్షితంగా ఇళ్ల వద్ద దింపడానికి వాహనాలను సమకూర్చాలని సెర్ప్ అధికారులకు సూచించారు. హాస్పిటల్స్‌లో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ఎక్కువసేపు వేచి ఉండే అవసరం లేకుండా అవసరమైన మేర డాక్టర్లు, సిబ్బందిని అందుబాటులోకి ఉంచుకోవాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులకు సూచించారు. కుర్చీలు, తాగునీరు, ఇతర సదుపాయాలు కల్పించాలన్నారు. ఒకేరోజు ఎక్కువ మందిని హాస్పిటల్‌కు తరలించి, వారికి ఇబ్బంది కలిగించొద్దన్నారు. ఒక పద్ధతి ప్రకారం షెడ్యూల్ మెయింటేయిన్ చేయాలని సూచించారు. స్క్రీనింగ్‌లో ఎవరికైనా అనారోగ్య సమస్యలు ఉన్నట్లు తేలితే, వారికి ఏమాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే చికిత్స ప్రారంభించాలన్నారు. స్క్రీనింగ్ జరిగే అన్ని హాస్పిటళ్లు, డయాగ్నస్టిక్ సెంటర్లలో అవసరమైన మేర సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలన్నారు. మహిళల నుంచి రక్త నమూనాల సేకరణ మొదలుకొని.. వాటిని ల్యాబ్‌లకు చేర్చే వరకు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని, సాంపిల్స్ దెబ్బతినకుండా పక్కాగా కోల్డ్ చైన్ ప్రోటోకాల్స్ మెయింటైన్ చేయాలన్నారు. ల్యాబ్‌లో నమూనాల వివరాలు (డేటా) ఎంటర్ చేసేటప్పుడు ఎలాంటి తప్పులు దొర్లకుండా చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని మంత్రి హెచ్చరించారు. అన్ని జిల్లాల డీఎంహెచ్‌వోలు, హాస్పిటళ్ల సూపరింటెండెంట్లు విధిగా క్షేత్రస్థాయిలో పర్యటించి స్క్రీనింగ్ జరుగుతున్న తీరును పర్యవేక్షించాలని మంత్రి ఆదేశించారు. ఎక్కడైనా చిన్నపాటి లోపాలు తలెత్తితే, వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, సత్వరమే తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు అన్ని విభాగాల మధ్య పక్కా సమన్వయం ఉండాలని మంత్రి స్పష్టం చేశారు.దేశంలోనే ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్యం కోసం ఈ ప్రణాళికను రూపొందించింది. నాన్-కమ్యూనికబుల్ వ్యాధులను ముందుగానే గుర్తించి, మెరుగైన వైద్యం అందించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం. 46 లక్షల మంది.. 30 రకాల పరీక్షలు: రాష్ట్రవ్యాప్తంగా 32 జిల్లాల్లోని 542 మండలాల పరిధిలో ఉన్న సుమారు 46 లక్షల మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు ఈ పరీక్షలు నిర్వహిస్తారు. ఒక్కో మహిళకు రక్తహీనత (అనీమియా), మధుమేహం, బీపీ, థైరాయిడ్, కాలేయం, కిడ్నీ పనితీరు తదితర 30 రకాల (జనరల్ మరియు ల్యాబ్) ఆరోగ్య పరీక్షలు చేస్తారు. తొలి దశలో ప్రతి జిల్లాలోని 5 మండలాల్లో ఈ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్నారు. మౌలిక వసతులు, సిబ్బంది లభ్యత ఆధారంగా రెండో దశలో మిగిలిన అన్ని మండలాలకు దీనిని విస్తరిస్తారు.సెర్ప్, వైద్యశాఖ సమన్వయం ఆధ్వర్యంలో మహిళలను సమీపంలోని పీహెచ్‌సీలకు తరలిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యునిటీ హెల్త్ సెంటర్లలో రిజిస్ట్రేషన్, జనరల్ చెకప్, బ్లడ్ శాంపిల్స్ కలెక్షన్ జరుగుతుంది. అక్కడినుంచి టీ-డయాగ్నస్టిక్స్‌కు శాంపిల్స్ తరలించి, అక్కడ పరీక్షలు చేస్తారు. లబ్దిదారుల ఆరోగ్య సమాచారాన్ని పదిలంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరికీ క్యూఆర్ (ఖీఖీ) కోడ్ అనుసంధానంతో డిజిటల్ హెల్త్ రికార్డులను సృష్టించి, ఈ-హెచ్ఎంఐఎస్ ప్లాట్‌ఫారమ్‌కు అనుసంధానిస్తారు. ఈ రిపోర్టులను నేరుగా లబ్దిదారుల మొబైల్‌కు ఎస్ఎంఎస్ (÷ూఓ÷ూ) రూపంలో, అలాగే 'ఈ-ఆరోగ్యం' యాప్ ద్వారా అందిస్తారు. డిజిటల్ డేటాబేస్ ద్వారా భవిష్యత్తులో రాష్ట్రంలో ఏ ప్రభుత్వ హాస్పిటల్‌కు వెళ్లినా.. మహిళలు తమ రిపోర్టులను కాగితాల రూపంలో తీసుకెళ్లాల్సిన అవసరం లేకుండానే సులభంగా వైద్య సేవలు పొందే అవకాశం లభిస్తుంది.

# చీఫ్ విప్ జీవీకి "A గ్రేడ్"...



**వినుకొండ మార్చి 12 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** వినుకొండ శాసన సభ్యులు, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులుకు »»Aμμ గ్రేడ్ దక్కింది. రాష్ట్రంలోని శాసన సభ్యుల పనితీరు ఆధారంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యేల పనితీరుపై సర్వే చేయించి, వచ్చిన నివేదికల ఆధారంగా గ్రేడ్లు ఇస్తూ మార్గనిర్దేశనం చేస్తున్నారు. పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాల్లో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ముందు వరుసలో నిలిచి "ూ" గ్రేడ్ సాధించటం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నుండి ప్రశంశలు అందుకున్నారు. రానున్న రోజుల్లో ప్రజలకు మరింత చేరువగా ఉంటూ వినుకొండను అభివృద్ధి చేయాలని తపిస్తున్న జీవీ ఆంజనేయులుకు ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వినుకొండ పర్యటనకు రావటం, వెటర్నరీ కాలేజీ ఏర్పాటు చేస్తామని ప్రకటించటం మరింత ఊరటనిచ్చింది. ఇవేకాక ఇప్పటికే నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పూర్తి చేసేదిశగా చంద్రబాబు నాయుడు భరోసా నివ్వటంతోపాటు, వినుకొండ పట్టణంలో 21 ఎకరాల స్థలాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి, వినుకొండకే తలమానికంగా తీర్చిదిద్దేందుకు సుమారు రూ.50కోట్ల నుండి 100 కోట్ల వరకు నిధులు ఇచ్చేందుకు చంద్రబాబు నాయుడు అంగీకారం తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలో 100 పేద కుటుంబాలను పీ4 ద్వారా దత్తత తీసుకున్న జీవీ ఆంజనేయులు దంపతులను సీఎం చంద్రబాబు గారు ప్రత్యేకంగా అభినందించారు. ప్రజాదర్బార్ ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జీవీ ఆంజనేయులు నియోజకవర్గ ప్రజలకు మరింత అందుబాటులో ఉంటూ, వారి సమస్యలు పరిష్కరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జీవీకి "ూ" గ్రేడ్ దక్కటంపై కేడర్లో ఉత్సాహం రెట్టింప్పైంది.

# పేద విద్యార్థులకు లక్ష రూపాయల స్కాలర్షిప్ పంపిణీ...



**నందిగామ మార్చి 12 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** శతాబ్దాలుగా ప్రాముఖ్యత గాంచిన ఆలయాలు, సేవా కార్యక్రమాలతో గుడివాడ పట్టణం ప్రత్యేక గుర్తింపు పొందిందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడలో దేవాదాయ శాఖకు చెందిన ధార్మిక సంస్థల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన పలు కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఘంటసాల నాగభూషణం అన్నదాన సత్రం ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేశారు. పేద కుటుంబాలకు చెందిన ప్రతిభావంతమైన విద్యార్థులు చదువులో ముందుకు సాగేందుకు ప్రోత్సాహం అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్య ద్వారా సమాజంలో మార్పు సాధ్యమవుతుందని, అందుకే సేవా సంస్థలు విద్యార్థులకు సహాయం చేయడం అభినందనీయమని అన్నారు. ఘంటసాల నాగభూషణం అన్నదాన సత్రం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా సత్రం ఆధ్వర్యంలో ఎంపిక చేసిన 50 మంది పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.2,000 చొప్పున మొత్తం రూ.1 లక్ష స్కాలర్షిప్ నగదును ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పంపిణీ చేశారు. విద్యార్థులు ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకుని మంచి స్థాయికి ఎదగాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు, ధార్మిక సంస్థల ప్రతినిధులు, సత్రం నిర్వాహకులు, స్థానిక నాయకులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని పలువురు ఆకాంక్షించారు

# చీడికాడ హాస్టల్పై ఆర్ఎస్యూ ఫిర్యాదు...




**నందిగామ మార్చి 12 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** చీడికాడ మండలంలోని బీసీ బాలికల వసతి గృహంలో అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ రెవల్యూషనరీ స్టూడెంట్ యూనియన్ (ఆర్ఎస్యూ) నాయకులు గురువారం బీసీ వెల్ఫేర్ శాఖ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. బీసీ వెల్ఫేర్ డైరెక్టర్ మల్లికార్జున, జాయింట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డిలను కలిసి హాస్టల్లో జరుగుతున్న అన్యాయాలపై విచారణ చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్ఎస్యూ నాయకులు మాట్లాడుతూ వసతి గృహంలో విద్యార్థినులకు ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం ఆహారం అందించడం లేదని ఆరోపించారు. సరైన పోషకాహారం లేకపోవడంతో విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అదేవిధంగా కొంతమంది సిబ్బంది విద్యార్థినులను అసభ్య పదజాలంతో దూషిస్తూ, వారితోనే వివిధ పనులు చేయిస్తున్నారని పేర్కొన్నారు. హాస్టల్ నిర్వహణలో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తున్నదని వారు అన్నారు. ముఖ్యంగా ఆదివారం రోజుల్లో కూడా విద్యార్థినులే పూరీలు తయారు చేస్తున్నారని, వంటగది పనులు చేయించడాన్ని తీవ్రంగా ఖండించారు. హాస్టల్లో తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి హాస్టల్లో పరిస్థితులను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆర్ఎస్యూ నాయకులు కోరారు. విద్యార్థినులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# బయో-ఫోర్టిఫికేషన్ తో పోషకాహార లోపం నివారణ: శాస్త్రవేత్త సూచన




**తాడేపల్లిగూడెం(ప.గో) మార్చి 12 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** పోషకాహార లోపాన్ని నివారించడానికి క్యారెట్, పాలకూర వంటి వాటిలో బయో-ఫోర్టిఫికేషన్ పద్ధతులను అవలంబించాలని వ్యవసాయ శాస్త్రవేత్త ఆలపాటి సత్యనారాయణ సూచించారు. గురువారం తాడేపల్లిగూడెం (వీ) వెంకట రామన్నగూడెం డా. వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయంలో 'దిగుబడి, నాణ్యత, తెగుళ్ల నిరోధకత, కూరగాయల పంటలో ఆధునిక పద్ధతులు' అనే అంశంపై నిర్వహించిన వెబినార్లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో వీసీ డాక్టర్ ధనుంజయరావు, డాక్టర్ రూత్ కూడా పాల్గొన్నారు. ఆధునిక పద్ధతుల ద్వారా కూరగాయల పంటల దిగుబడి, నాణ్యతను పెంచే మార్గాలపై చర్చించారు.

# కోటప్పకొండలో అన్నప్రసాదంలో బయటపడిన నాణ్యత లోపం

## అర్చకులు పై బెదిరింపులకు పాల్పడుతున్న ప్రజాప్రతినిధి



**పల్నాడు జిల్లా.మార్చి 12 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** నరసరావుపేట మండలం కోటప్పకొండలోని ప్రముఖ శైవ క్షేత్రం త్రికోటేశ్వరస్వామి సన్నిధిలో భక్తుల సౌకర్యార్థం ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తుంటారు. ఉచిత అన్నదాన కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున విరాళాలు అందిస్తుంటారు. అన్నప్రసాదం ను గత కొంతకాలంగా నాణ్యతలేని బియ్యంతో నైవేద్యం నిర్వహిస్తున్నట్లు పలువురు భక్తులు ఆరోపించారు. అన్న పసాదం నైవేద్యం స్వీకరించిన వారికి కడుపునెప్పి రావడంతో ప్రసాదంను ఆలయ అర్చకులు, భక్తులు పరిశీలించారు. నైవేద్యం వాసనతో ఉందంటూ భక్తులు ఆరోపించారు. ప్రసాదంగా స్వీకరించలేక కోతులకు పెట్టిన వీడియోలు బయటకు రావడంతో అన్న ప్రసాదంలో నాణ్యత లోపం వివాదశీ తెర మీదకు వచ్చింది. ప్రతి దేవాలయంలో ప్రసాదాలు, వంట బ్రాహ్మణులచే ప్రసాదాల తయారీ చేపించాలని ఉన్న నియమాన్ని కోటప్పకొండలో పక్కపెట్టిన పరిస్థితి కనిపించింది. ఆలయంలో ఉన్న లోపాలు సరిదిద్దుకోవాలి అంటూ శివరాత్రి తిరునాళ్లకు ముందు ఆలయ అధికారులను ఆర్జేసి చంద్రశేఖర్ ఆజాద్ హెచ్చరించారు. ఇప్పుడు ప్రసాదంలో లోపాలు బయటకు రావడంతో ఓ ప్రజాప్రతినిధి అర్చకులను సస్పెండ్ చేయిస్తానంటూ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం.. ప్రస్తుతం రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న ప్రసాదాల వివాదంలో కోటప్పకొండ తెరపైకి రావడం ఎలాంటి పరిస్థితులకు దారి తీస్తుందోనని భక్తులు చర్చించుకుంటున్నారు.

# రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌లి లికాంగ్రెస్ పార్టీదే అధికారం

## 16వ ఆవిర్భావ దినోత్సవం లో వర్కింగ్ ప్రెసిడెంట్ గోపిరెడ్డి




**పల్నాడు జిల్లా.మార్చి 12 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** రాబోయే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీదే అధికారం అని పలనాడు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా స్థానిక లింగంగుంట్ల లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వందలాది కార్యకర్తల నడుమ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది మంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నడుమ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించి, భారీ కేక్ ను కట్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.... వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి నేటికి 15 సంవత్సరాలు పూర్తి అయి 16వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వందలాది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉందనీ ,పోరాటాల నడుమ పుట్టిన పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని, జాతీయ కాంగ్రెస్ పార్టీ ఓదార్పు యాత్రను వ్యతిరేకించినందున ,ఆ పార్టీ నుంచి బయటికి వచ్చి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని స్థాపించి ఎంపీగా పోటీ చేసి 5,750000 వేల భారీ మెజార్టీతో గెలుపొంది పార్లమెంట్లోకి వైయస్ జగన్మోహన్ రెడ్డి అడుగుపెట్టారని , మరియు వైయస్ విజయమ్మ గారు పులివెందుల అసెంబ్లీ నుంచి పోటీ చేసి గెలుపొంది అసెంబ్లీలో అడుగు పెట్టారని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రస్థానం ఇద్దరితో ప్రారంభమైందని అంచెలంచలుగా ఎదిగి 2014 లో 67 మంది, 2019లో 151 మంది ఎమ్మెల్యేలతో గెలుపొంది ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ రాష్ట్ర ప్రజలకు మేలు చేసిన ఏకైక పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని ,విద్య మరియు వైద్య రంగాలలో నూతన ఆవిష్కరణలు తీసుకొచ్చి, 17 మెడికల్ కళాశాలలు తో వైద్ రంగాన్ని బలోపేతం చేయాలని సంకల్పించిన తొలి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని, ఆయన పాలనా కాలంలో పేద ప్రజలకు మేలు కలిగే పలు పథకాలను వర్తింప చేశారని, దురదృష్టవశాత్తు 2024 లో పార్టీ ఓటమిపాలైందని, అయినప్పటికిని ప్రజల పక్షాన నిలబడి అనేక పోరాటాలు చేస్తున్నామని, ముఖ్యంగా నరసరావుపేట నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్నామని ,గుడ్ మార్నింగ్ నరసరావుపేట కార్యక్రమం తో ప్రజలకు మరింత చేరువ అవుతున్నామని ,ఈ ప్రభుత్వం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందని, ఈ కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు రాబోయే ఎన్నికల్లో ఇంటికి పంపించడం ఖాయమని, నరసరావుపేట నియోజకవర్గంలో 6500 మంది జగనన్న సైనికులతో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని పూర్తి చేయనున్నామని , సంస్థాగతంగా పార్టీ పూర్తిస్థాయిలో అవుతుందని, రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని, శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి కానున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు .ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వందలాదిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఉప్పు సత్యాగ్రహానికి నివాళులు...



**నందిగామ మార్చి 12 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** గంపలగూడెం మండలం పెనుగొలెనులో గురువారం శిరిడి సాయిబాబా సేవా కమిటీ ఆధ్వర్యంలో ఉప్పు సత్యాగ్రహాన్ని స్మరించుకుంటూ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. 1930 మార్చి 12న మహాత్మా గాంధీ నాయకత్వంలో ప్రారంభమైన ఉప్పు సత్యాగ్రహం భారత స్వాతంత్ర్య పోరాటంలో కీలక ఘట్టంగా నిలిచిందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేపట్టిన అహింసా మార్గం ప్రపంచానికి ఆదర్శమని పలువురు పేర్కొన్నారు. సబర్మతి ఆశ్రమం నుంచి దండి వరకు మహాత్మా గాంధీ చేపట్టిన పాదయాత్ర బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజల్లో భారీ చైతన్యం తీసుకువచ్చిందని గుర్తు చేశారు. శిరిడి సాయిబాబా సేవా కమిటీ అధ్యక్షులు వూటుకూరు నారాయణరావు మాట్లాడుతూ ఉప్పు సత్యాగ్రహం దేశ స్వాతంత్ర్య పోరాటంలో మైలురాయిగా నిలిచిందన్నారు. ఈ అహింసాయుత ఉద్యమం ప్రభావంతో దేశవ్యాప్తంగా సుమారు 80 వేల మంది జైలు పాలయ్యారని తెలిపారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలను నేటి తరాలు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు కార్యక్రమంలో టీచర్ కె.లింగమ్మ, పంది సైదులు తదితరులు పాల్గొని గాంధీజీ సేవలను స్మరించారు. గ్రామస్థులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై మహాత్మా గాంధీకి నివాళులు అర్పించారు.

# వినియోగదారుడికి ఎల్ఐసి పాలసీ డబ్బులు, ఖర్చులు చెల్లించాలి...

## కృష్ణా జిల్లా పర్మనెంట్ లోకాదాలత్ ఆదేశాలు..

**మచిలీపట్నం మార్చి 12 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** పిర్యాధి చెందిన రెండు ఎల్ఐసి పాలసీ లకు సంబంధించిన పాలసీ సొమ్ములు ఖర్చులతో సహా చెల్లించాలని మచిలీపట్నం ఎల్ఐసి అధికారులు ఆదేశిస్తూ కృష్ణాజిల్లా పర్మనెంట్ లోక్ అదాలత్ ఫర్ పబ్లిక్ యుటిలిటీ సర్వీసెస్ చైర్మన్ ఓ. వెంకట నాగేశ్వరరావు సభ్యులు ఎస్. నరసింహారావు గురువారం తీర్పు చెప్పారు. మచిలీపట్నం జవార్ పేటకు చెందిన వై. శ్రీనివాసరావు అనే ఫిర్యాది తనకు రెండు ఎల్ఐసి పాలసీలు ద్వారా రావాల్సిన సొమ్మును ఇవ్వకుండా ఎల్ఐసి అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని పేర్కొంటూ రెండు పిటిషన్లు దాఖలు చేశారు. ఫిర్యాది మామయ్య బంటుమిల్లి రామారావు 2009 అక్టోబర్ 28వ తేదీన మచిలీపట్నం ఎల్ఐసి లో జీవన్ మిత్ర అనే ఇన్సూరెన్స్ పాలసీని 50 వేల రూపాయలకు తీసుకుని ఫిర్యాది శ్రీనివాసరావును నామిని గా ఏర్పాటు చేశారు. పతి మూడు నెలలకి 1,236. 00 ప్రీమియం అమౌంట్ను 2013 జూన్ వరకు చెల్లించాడు. 2013 డిసెంబర్ లో బంటుమిల్లి రామారావు మరణించడంతో నామినీగా ఫిర్యాది దరఖాస్తు చేయగా క్లైమును ఎల్ఐసి అధికారులు తిరస్కరించారు. సదరు ఇన్సూరెన్స్ పాలసీ పూర్వపరాలు పరిశీలించిన పిదప ఫిర్యాది వాదన తో ఏకీభవిస్తూ ఎల్ఐసి అధికారులు 50 వేల రూపాయలు ఎల్ఐసి ప్రీమియం అమౌంటు మరియు 19,760 రూపాయలు ప్రీమియం సొమ్ము కలిపి 69,760 మరియు 2000 రూపాయలు ఖర్చులతో మూడు నెలల లోపు చెల్లించాలని తీర్పు చెప్పారు. అదేవిధంగా 2009 ఆగస్టు 20వ తేదీన ఫిర్యాది తల్లి వరాలమ్మ జీవన్ మంగళ పాలసీ 50,000 రూపాయలు తీసుకుని ఫిర్యాది ని నామినిగా పెట్టింది. ఆమె కూడా ప్రతి మూడు నెలలకి 1230 రూపాయలు ప్రిమియం 2016 జూన్ 20 వరకు చెల్లించారు. 2016 అక్టోబర్లో ఫిర్యాది తల్లి మరణించింది. ఇన్సూరెన్స్ క్లెయిమ్ కోసం వెల్లిన ఫిర్యాదుకి ఎల్ఐసి అధికారులు కుంటి షాపులతో పాలసీ సొమ్ము నిరాకరించారు. ఫిర్యాది మరో ఫిర్యాదును దాఖలు చేయగా, ఎల్ఐసి అధికారులు ఫిర్యాది కి మూడు నెలల లోపు 50 వేల రూపాయలు పాలసీ సొమ్మును మరియు 2000 రూపాయలు ఖర్చులు కింద చెల్లించాలని చైర్మన్ ఓ వెంకట నాగేశ్వరరావు సభ్యులు ఎస్ నరసింహారావు తీర్పు చెప్పారు

# తిరువూరు కొత్త తహసిల్దార్గా పి. వైకుంఠరావు బాధ్యతలు స్వీకరణ



**తిరువూరు మార్చి 12 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** గురువారం, పి. వైకుంఠరావు తిరువూరు తహసిల్దార్గా నియమితులయ్యారు. ఆర్డిఓ కార్యాలయంలో ఏవోగా పనిచేస్తున్న ఆయనకు ఉన్నతాధికారులు ఈ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన ఇంచార్జి తహసిల్దార్ నాగమణి నుంచి అధికారిక బాధ్యతలు స్వీకరించారు. తన వంతు కృషితో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానని వైకుంఠరావు తెలిపారు.

# బాపట్ల జిల్లా ఎస్ డబ్ల్యూ ఎఫ్ అధ్యక్షుడిగా సత్యనారాయణ ఎన్నిక




**బాపట్ల మార్చి 12 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** బాపట్ల జిల్లా ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) 2వ మహాసభ రేపల్లెలో విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీ ఎన్నికైంది. జిల్లా అధ్యక్షుడిగా ఏ. సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా బి. తిరుమలరెడ్డి, కోశాధికారిగా బి. శ్రీనివాసుతో పాటు 9 మందితో కూడిన నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఆర్టీసీ విద్యుత్ బస్సులను కొనుగోలు చేయాలని, స్త్రీ శక్తిలో సమస్యల వల్ల ఉద్యోగులపై ఒత్తిడి, అక్రమ తొలగింపులు ఆపాలని ఈ మహాసభలో తీర్మానించారు.

# రేపల్లెలో ఐద్వా ఆవిర్భావ దినోత్సవం



**బాపట్ల మార్చి 12 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం రేపల్లె ప్రజా సంఘాల కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రామిక మహిళా నాయకులు ఎన్. కృష్ణకుమారి జెండాను ఆవిష్కరించారు. ఐద్వా నాయకులు సీహెచ్. సుదీప్తి, కే. ఝాన్సీలు మాట్లాడుతూ, సమాజంలో మహిళల హక్కుల కోసం ఐద్వా సుదీర్ఘ పోరాటం చేస్తుందని, మహిళలను చైతన్యవంతం చేస్తూ వారి సమస్యల పరిష్కారానికి అగ్రస్థానంలో నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కష్టాల నాయకుడికి 'ప్రైమ్' షాకు ?

రాజకీయాలంటే అంతే. అడుగుపెట్టాక చాలా బురదను కడుక్కోవాల్సి ఉంటుంది. కొందరు తట్టుకుంటారు. కొందరు వదిలేస్తారు. చిరంజీవి ప్రజారాజ్యం విషయంలో ఎక్కడైతే విఫలమయ్యారో పవన్ కళ్యాణ్ అక్కడే జనసేన రూపంలో పోరాటం చేసి డిప్యూటీ సిఎం దాక వచ్చారు. పక్క రాష్ట్రంలో రజనీకాంత్, కమల్ హాసన్ తమ వల్ల కాదని తిరిగి సినిమాల్లోకి వస్తే, ఎంజిఆర్ లాంటి లెజెండరీ స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేకపోయారు. తాజాగా తన పొలిటికల్ ప్రస్థానాన్ని ఘనంగా ఆరంభించాలని చూస్తున్న విజయ్ కు ఎన్నో అడ్డంకులు తలెత్తుతున్నాయి. రోడ్ షోలో అభిమానులు చనిపోవడం, దాని మీద ఢిల్లీలో విచారణ, భార్య సంగీత విడాకుల వ్యవహారం, త్రిషతో ప్రేమాయణం పుకార్లు ఇలా రకరకాల వ్యూహ్యాల్లో చిక్కుకున్నాడు. వీటికన్నా ముందు సంక్రాంతి నుంచి వాయిదా పడుతున్న జన నాయకుడు విడుదల గురించి స్పష్టత లేక ఫ్యాన్స్ అసహనానికి గురవుతున్నారు. చెన్నై టాక్ ప్రకారం జన నాయకుడు విడుదలలో విపరీతమైన



జాప్యం జరిగిన కారణంగా అమెజాన్ ప్రైమ్ ఓటిటి డీల్ రద్దు చేసుకుందట. అధికారికంగా ఇంకా బయటికి చెప్పలేదు కానీ న్యూస్ అయితే జోరుగా చక్కర్లు కొడుతోంది. ఇస్తామన్న నూటా ఇరవై కోట్ల ఒప్పందం ఈ ఆలస్యం వల్ల నిర్మాత చేజారిపోయినట్టు వినికిడి. థియేటర్ రిలీజ్ డేట్ కు అనుగుణంగానే ఓటిటి అగ్రిమెంట్లు రాసుకుంటాయి. అది పదే పదే మిస్ అయితే క్యాన్సిల్ చేసుకునే హక్కు కూడా ఉంటుంది. గతంలో హరిహర వీరమల్లు విషయంలోనూ ఇదే సమస్య తలెత్తితే ఏదోలా నిర్మాత ఏఎం రత్నం మేనేజ్ చేసుకుంటూ వచ్చారు. చివరికి భారీ కోత విధించాక ఈ సినిమాని ప్రైమ్ కొందనే వార్త చక్కర్లు కొట్టింది. మరి జన నాయకుడుకి అలాంటి వెసులుబాటు ఇస్తారో లేదో చూడాలి. అయితే జన నాయకుడు విడుదలై బ్లాక్ బస్టర్ అయితే తర్వాతైనా కొనేందుకు ఓటిటిలు ముందుకు వస్తాయి. కొంచెం సొమ్ము తగ్గుతుంది అంతే. వీలైనంత త్వరగా నిర్మాణ సంస్థ కెవిఎన్ ఈ ప్రచారాలకు చెక్ పెట్టడం బెటర్.




## మార్కెటింగ్ అవసరం లేని కొత్త పాఠం



వందల కోట్లతో ప్యాన్ ఇండియా మూవీస్ తీస్తున్నప్పుడు పెద్ద ఎత్తున ప్రమోషన్లు అవసరం. ఎవరికైనా ఇది తప్పదు. ఎప్పుడో 2027 ఏప్రిల్ లో వచ్చే వారణాసి కోసం రాజమౌళి ఇప్పటి నుంచే విదేశీ మీడియాకు ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. టైటిల్ లాంచ్ కోసమే కోట్లు ఖర్చు పెట్టి హైదరాబాద్ లో ఈవెంట్ చేశారు. నెలకోసారి ఏదో రూపంలో ట్రెండింగ్ అయ్యే కంటెంట్ ఇస్తున్నాడు. ఇదంతా గ్లోబల్ అటెన్షన్ కోసమే. బడ్జెట్ తో సంబంధం లేకుండా ప్రతి సినిమాకు ఇది ఫాలో కావాల్సిందే. కానీ దురంధర్ ది రివెంజ్ కొత్త గ్రామర్ నేర్పిస్తోంది. ఇది వరకు బాలీవుడ్ మేకర్స్ చదవని మార్కెటింగ్ పాఠాన్ని చదువుకోమంటోంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్నా నిర్మాత సంస్థ జియో స్టూడియోస్, నిర్మాత కం దర్శకుడు ఆదిత్య ధార్ ఎలాంటి పబ్లిసిటీ చేయడం లేదు. ఇంటర్వ్యూలు ఇవ్వడం, కపిల్ శర్మ లాంటి కామెడీ షోలలో పాల్గొని స్కిట్లు చేయడం లాంటి వాటికి దూరం ఉంటున్నారు. రణ్వీర్ సింగ్, సంజయ్ దత్, అక్షయ్ ఖన్నా, అర్జున్ రాంపాల్ లాంటి పెద్ద క్యాస్టింగ్ ఉన్నప్పటికీ ఎవరూ మీడియా కెమెరా ముందుకు రావడానికి ఇష్టపడటం లేదు. ఇంత లో ప్రొఫైల్ మెయింటైన్ చేస్తున్నా బుకింగ్స్ మాత్రం అదిరిపోతున్నాయి. ఇప్పటికే 50 కోట్లు వసూలైపోగా రోజుకు బుక్ మై షోలో కనిష్టంగా 30 వేలకు పైగా టికెట్లు అమ్ముడుపోతున్నాయి. దురంధర్ మొదటి భాగం ప్రభావం ఏ స్థాయిలో ఉందంటే రేపటి నుంచి ఇండియా వైడ్ అయిదు రోజుల పాటు మరోసారి దీన్ని స్క్రీనింగ్ చేస్తున్నారు. హిందీలోనే ఇలా ఉంటే ఇక తెలుగు తమిళ ప్రమోషన్లు ఏం పట్టించుకుంటారు. అయినా సరే హైదరాబాద్ లో ఆల్ టైం రికార్డు నమోదయ్యేలా ఉంది. ఏపీ మెయిన్ సెంటర్స్ లో సాయంత్రం షోలు దాదాపు ఫుల్ అయ్యాయి. రాత్రికి పాజిటివ్ టాక్ వస్తే నెక్స్ట్ డే నుంచి ఉస్తాద్ భగత్ సింగ్ ఉన్నా సరే వసూళ్ల మోత ఖాయం. ఇక్కడ గమనించాల్సిన పాయింట్ ఒకటుంది. కంటెంట్ స్ట్రాంగ్ గా ఉంటే ఎలాంటి గిమ్మిక్కులు చేయకపోయినా జనం ఆటోమేటిక్ గా సినిమా చూస్తారు. కానీ అన్ని సినిమాలకు ఇదే సూత్రం వర్తించదు. ఎలా చూసుకున్నా దురంధర్ ఆస్కార్ మెట్లు ఎక్కలేదు. ఎక్కే ఛాన్స్ లేదు. కానీ వారణాసి లాంటివి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకునే స్కోప్ ఉన్నవి. అందుకే జక్కన్న అంతగా కష్టపడతారు. దురంధర్ కు అంత శ్రమ అవసరం లేదు కాబట్టి రిలాక్స్ అవుతుంది.

# పవన్ ఫ్యాన్స్ బాధ అర్థం చేసుకున్నారు

అభిమానులందు పవన్ అభిమానులు వేరయా అంటే అందులో అతిశయోక్తి ఏమీ లేదు. ఆయనకున్న లాయల్ ఫ్యాన్ బేస్ ఇండియా మొత్తంలో చాలా కొద్దిమందికే ఉంటుంది. అన్ కండిషనల్ లవ్, సపోర్ట్ అన్న మాటలకు అర్థం పవన్ ఫ్యాన్స్ అని చెప్పొచ్చు. పవన్ తమకు నచ్చని సినిమా చేస్తే.. అది మేకింగ్‌లో ఉన్నంత కాలం ఎంత వ్యతిరేకించినా సరే.. బొమ్మ థియేటర్లలోకి వచ్చిందంటే కళ్లు మూసుకుని పవన్ దర్శనం కోసం వెళ్లిపోతారు. రీమేక్‌లు కావడం వల్ల కావచ్చు.. హీరో ఎలివేషన్లు ఆశించినంత ఉండకపోవచ్చన్న అంచనాల వల్ల కావచ్చు.. గోపాల గోపాల, కాటమరాయుడు, వకీల్ సాబ్, భీమ్లా నాయక్, బ్రో.. ఇలా చాలా సినిమాల విషయంలో పవన్ ఫ్యాన్స్ వ్యతిరేకతను ప్రదర్శించారు. కానీ ఆ చిత్రాలన్నింటికీ మంచి ఓపెనింగ్స్ వచ్చాయి. విడుదల ముంగిట ఏమాత్రం ఆశలు లేని 'హరిహర వీరమల్లు' విషయంలోనూ ఇదే జరిగింది. పవన్ సినిమాల గురించి ముందు ఏమన్నా సరే.. రిలీజ్ టైంకి అన్నీ పక్కన పెట్టి థియేటర్లకు పరుగులు పెట్టేస్తారు అభిమానులు. ఐతే పవన్ అభిమానుల ఉత్సాహాన్ని నిర్మాతలు క్యాష్ చేసుకుంటున్నారనే విమర్శ ఎప్పట్నుంచో ఉంది. పవన్ సినిమాలకు పెయిడ్ ప్రిమియర్స్, బెనిఫిట్ షోలు ప్లాన్ చేస్తున్న నిర్మాతలు రూ.800-1000 మధ్య రేటు పెడుతున్నారు. ఈ రేట్లు మరీ ఎక్కువ అని అసంతృప్తి వ్యక్తం చేస్తూనే అభిమానులు టికెట్లు కొంటూ వస్తున్నారు. అభిమానులను దోచేసుకుంటున్నారంటూ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున కామెంట్లు వస్తున్నాయి. పవన్ రాజకీయ ప్రత్యర్థులు కూడా ఈ విషయాన్ని హైలైట్ చేస్తూ వస్తున్నారు. ఐతే పవన్ కొత్త సినిమా 'ఉస్తాద్ భగత్ సింగ్' విషయంలో మాత్రం నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఆచితూచి అడుగు వేసింది. ఏపీలో ప్రిమియర్స్‌కు



ఎంత రేటు అడిగితే అంత ఇచ్చే పరిస్థితి ఉన్నా.. ఈ షోలకు రూ.500 రేటే అడిగారు. జీవో రావడం లాంఛనమే. బెనిఫిట్ షోలకు ఇది రీజనబుల్ రేటు అనడంలో సందేహం లేదు. అభిమానులు చాలా సంతోషంగా ఈ రేటు పెట్టి సినిమా చూస్తారు. తెలంగాణలో రేట్ల పెంపుకి ఛాన్సే ఉన్నట్లు కనిపించడం లేదు. నార్మల్ రేట్లతోనే బెనిఫిట్ షోలు వేస్తే ఆశ్చర్యం లేదు. రెగ్యులర్ షోలకు కూడా అవే రేట్లు కొనసాగే పరిస్థితి కనిపిస్తోంది. ఇది అభిమానులతో పాటు ప్రేక్షకులందరికీ ఉత్సాహాన్నిచ్చే విషయమే. దీని వల్ల ఫుట్ ఫాల్స్ పెరిగి అంతిమంగా నిర్మాతలకు కూడా మేలే జరుగుతుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.




# బిజినెస్ న్యూస్



## అశోక్ లేలాండ్ రూ.500 కోట్ల పెట్టుబడి: ఎందుకంటే?

వాణిజ్య వాహన తయారీ హిందుజా గ్రూప్ దిగ్గజం అశోక్ లేలాండ్ తాజాగా గ్రీన్‌ఫీల్డ్ బ్యాటరీ ప్యాక్ తయారీపై దృష్టి పెట్టింది. ఇందుకు చెన్నై సమీపంలో తయారీ యూనిట్ నెలకొల్పేందుకు రూ. 500 కోట్లవరకూ ఇన్వెస్ట్ చేయనున్నట్లు వెల్లడించింది. వెరసి కొత్త బ్యాటరీ ప్యాక్ తయారీ ప్లాంటు ఏర్పాటుకు వీలుగా పిళ్లైపక్కం(చెన్నై)లో భూమి పూజ నిర్వహించినట్లు పేర్కొంది. ఈ ప్రాజెక్టుపై రూ. 400--500 కోట్లు వెచ్చించనున్నట్లు తెలియజేసింది. ఇందుకు 2025 సెప్టెంబర్‌లోనే హిందుజా గ్రూప్ పెట్టుబడులలో భాగంగా అవగాహనా ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఎలక్ట్రిక్ మొబిలిటీ ప్రయాణంలో ఇది కీలక ముందడుగుగా కంపెనీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ ధీరజ్ హిందుజా పేర్కొన్నారు. అంతేకాకుండా దేశీయంగా పటిష్ట ఈవీ ఎకోసిస్టమ్ ఏర్పాటులో తమ కట్టుబాటుకు మరింత మద్దతివ్వనున్నట్లు వివరించారు. తద్వారా దేశీయంగా ఈవీ బ్యాటరీ ప్యాక్ ఉత్పత్తికి వీలు కల్పించనున్నట్లు తెలియజేశారు.



## పెరగనున్న ఆడి కార్ల ధరలు: ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి



జర్మన్ లగ్జరీ కార్ల తయారీ సంస్థ ఆడి.. భారతదేశంలో తన ఉత్పత్తుల ధరలను 2 శాతం వరకు పెంచనున్నట్లు తెలిపింది. ఇన్‌పుట్ ఖర్చులు పెరగడం, కరెన్సీ హెచ్చుతగ్గుల కారణంగా 2026 ఏప్రిల్ 1 నుంచి కొత్త ధరలు అమల్లోకి రానున్నట్లు వెల్లడించింది. ఏ మోడల్ ధర ఎంత అనేది త్వరలోనే తెలుస్తుంది. ధరల అప్డేట్ గురించి ఆడి ఇండియా బ్రాండ్ డైరెక్టర్ బల్బీర్ సింగ్ ధిల్లాన్ మాట్లాడుతూ.. ధరల పెరుగుదల ప్రభావాన్ని మా కస్టమర్లపై తగ్గించడానికి మేము కట్టుబడి ఉన్నాము" అని అన్నారు. ధరల పెరుగుదల భారతదేశంలో ఆడి యొక్క పూర్తి లైనప్‌ను ప్రభావితం చేస్తుంది, ఇందులో ఆడిQ4,Q5,Q6,Q3,Q3 స్పోర్ట్‌బ్యాక్,Q5, Q7, Q8 & RSQ8 పెర్ఫార్మెన్స్ వంటి మోడళ్లు ఉన్నాయి. 2026 జనవరి నెలలో దేశీయ వాహన తయారీ సంస్థలు మాత్రమే కాకుండా.. బిఎండబ్ల్యు, మెర్సిడెస్ బెంజ్ కంపెనీలు కూడా తమ ఉత్పత్తుల ధరలను పెంచినట్లు అధికారికంగా వెల్లడించాయి. ఇప్పుడు అదే బాటలో ఆడి ఇండియా కూడా అడుగులు వేసింది.

## వాట్సప్, ఫేస్‌బుక్‌లో యాంటీ స్కామ్ టూల్స్.. ఎలా పనిచేస్తాయంటే?

వాట్సప్, ఫేస్‌బుక్ వేదికగా జరిగే మోసాలకు చెక్ పెట్టేందుకు మెటా సిద్ధమైంది. సైబర్ నేరగాళ్ల నుంచి యూజర్లను రక్షించేందుకు కొత్తగా యాంటీ స్కామ్ టూల్స్‌ను ప్రవేశపెట్టింది. వాట్సప్, ఫేస్‌బుక్, మెసెంజర్ యాప్‌లలో ఆయా టూల్స్ పనిచేస్తాయి. ఇవి మోసాలను గుర్తించడంతో పాటు కేటుగాళ్ల బారిన పడకుండా యూజర్లను నిలువరించడంలో సాయపడతాయి. వాట్సప్ వేదికగా నిత్యం సైబర్ మోసాలు జరుగుతుంటాయి. ఇందులో డివైజ్ లింకింగ్ ఫీచర్ ఉపయోగించేవి చేసేవే అధికం. వాట్సప్ యూజర్ల సౌలభ్యం కోసం తీసుకొచ్చిన ఈ ఫీచర్ ద్వారా కేటుగాళ్లు సదరు వ్యక్తి అకౌంట్‌ను తమ అధీనంలోకి తీసుకుంటున్నారు. వారి వ్యక్తిగత సందేశాలు చదవడంతో పాటు, వారి పేరిట డబ్బులు అడగడం, గ్రూపుల్లో ఏపీకే ఫైల్స్‌ను పోస్ట్ చేయడం వంటివి చేస్తుంటారు. ఇలా లింక్ డివైజ్ ఫీచర్ దుర్వినియోగం కాకుండా ఉండేందుకు వాట్సప్ కొత్త సదుపాయం తీసుకొచ్చింది. ఎవరైనా లింక్ డివైజ్‌ను అనధికారికంగా వాడుదామని ప్రయత్నిస్తే.. చివరి నిమిషంలో 'బహుశా ఇది స్కామ్ అయ్యుండొచ్చు' అంటూ ఒక అలర్ట్ చేయడంతో పాటు 'డోంట్' లింక్ అనే ఆప్షన్



క్లిక్ చేసి బయటకు వచ్చేసే అవకాశాన్ని మెటా కల్పిస్తోంది. కొన్నిసార్లు ఫేస్‌బుక్ ఫ్రెండ్ లిస్ట్‌లో ఉన్న వ్యక్తుల నుంచే మళ్లీ కొత్తగా ఫ్రెండ్ రిక్వెస్టులు వస్తుంటాయి. ఇంకో ఖాతా అయ్యుంటుందిలే అని యాక్సెప్ట్ చేసే వారే ఎక్కువ. ఇది వరకే కొందరు మ్యూచువల్ ఫ్రెండ్స్ ఉండడం వల్ల ఎక్కువ మంది నమ్మి ఓకే చేస్తుంటారు. కొద్ది రోజుల తర్వాత ఆ ఖాతా నుంచి మెసేజులు పెడుతూ అత్యవసరం పేరిట డబ్బులు అడగడం వంటివి చేస్తుంటారు. ఈ తరహా మోసాలకు చెక్ పెట్టేందుకు మెటా కొత్త ఏఐ టూల్‌ను తీసుకొచ్చింది. ఏదైనా అనుమానిత ఫేస్‌బుక్ ఖాతా నుంచి ఫ్రెండ్ రిక్వెస్ట్ వస్తే.. వారి లొకేషన్, మ్యూచువల్ కాంటాక్టులు, ఫేస్‌బుక్‌లో చేరి ఎన్ని రోజులైంది? వంటి వివరాలు చూపించి అలర్ట్ చేస్తుంది. ఫేస్‌బుక్ మెసెంజర్‌లో కూడా కొత్త ఖాతా నుంచి వచ్చే సందేశాల పట్ల యూజర్లను అప్రమత్తం చేస్తుంది.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు




గురువారం ఉదయం నష్టాల్లో మొదలైన దేశీయ స్టాక్ మార్కెట్లు.. ట్రేడింగ్ క్లోజ్ అయ్యే సమయానికి భారీ నష్టాలను చవిచూశాయి. సెన్సెక్స్ 829.29 పాయింట్ల నష్టంతో 76,034.42 వద్ద, నిఫ్టీ 227.70 పాయింట్ల నష్టంతో 23,639.15 వద్ద నిలిచాయి. ఐసీడీఎస్ లిమిటెడ్, రీగాల్ రిసోర్సెస్ లిమిటెడ్, డీసీఎం ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, కాన్ఫిడెన్స్ పెట్రోలియం ఇండియా లిమిటెడ్, ఉషా మార్టిన్ ఎడ్యుకేషన్ ౘ సొల్యూషన్స్ లిమిటెడ్ వంటి కంపెనీలు టాప్ గెయినర్స్ జాబితాలో చేరాయి. ప్రజయ్ ఇంజనీర్స్ సిండికేట్ లిమిటెడ్, క్రియేటివ్ ఐ లిమిటెడ్, అవాన్మోర్ క్యాపిటల్ ౘ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ లిమిటెడ్, అక్యూస్ లిమిటెడ్, కేంబ్రిడ్జ్ టెక్నాలజీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ కంపెనీలు నష్టాలను చవిచూశాయి.

# యుద్ధం ఆపండి

- కొనసాగితే దేశ ఆర్థిక వ్యవస్థలు కుదేలు - ప్రజలపై అధిక భారాలు
- ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దాడులను ఖండిస్తూ కార్మిక సంఘాల నిరసన



**విశాఖపట్నం, మార్చి 12 (నేటి మనదేశమ్) :** ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధోన్మాదాన్ని ఖండిస్తూ అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి కుమార్, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జిఎస్‌జె.అచ్యుతరావు మాట్లాడుతూ ఆయిల్ మీద పెత్తనం కోసం అమెరికా, ఇజ్రాయిల్ ఇరాన్‌పై ఈ యుద్ధం చేస్తున్నాయన్నారు. దీన్ని తక్షణం ఆపాలని, లేనిపక్షంలో దేశ ఆర్థిక వ్యవస్థ, కార్మికులు, రైతులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. దేశంలో గ్యాస్ కొరత నెలకొందన్నారు. కమర్షియల్ గ్యాస్ సరఫరా తగ్గిపోవడం వల్ల హోటళ్లు, గిగ్ వర్కర్లు, తోపుడుబండ్ల కార్మికులు, హాస్టల్స్ ఇలా ప్రతి రంగం అతలాకుతలమవుతున్నాయన్నారు. మన దేశం నుండి ఎగుమతయ్యే రొయ్యలు, గుడ్లు, అరటి పండ్లు, ఉల్లిపాయలు వంటివి ఎగుమతి కాకుండా ఆగిపోయాయన్నారు. దేశ ప్రయోజనాలరీత్యా మోడీ తన విధానాలను మార్చుకొని యుద్ధం ఆపేందుకు కృషి చేయాలన్నారు. యుద్ధం వద్దని ప్రజలు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు చేయాలని కోరారు. ఐక్యరాజ్యసమితిలో యుద్ధం ఆపాలని భారత ప్రభుత్వం తీర్మానం ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. మోడీ కనీసం నోరు విప్పకపోవడం వల్ల దేశం తీవ్రంగా నష్టపోతోందని తెలిపారు. యుద్ధం వల్ల కలిగిన నష్టాన్ని తెలియజేశారు. ఇప్పటికే పాకిస్తాన్‌లో లీటర్ పెట్రోల్ ధర రూ.350 దాటిందన్నారు. భారత దేశంలో గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధరను రూ.60కు పెంచారని, భవిష్యత్తులో చమురు నిక్షేపాలు నిల్వలు లేవని ప్రకటనలు చేస్తున్నారని అన్నారు. దేశంలో చమురు ధరలు పెరిగితే ప్రజలు వాడే నిత్యావసర ధరలన్నీ పెరుగు తాయన్నారు. తక్షణమే యుద్ధం ఆపి ప్రపం చంలో శాంతి నెలకొల్పాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కెఎం.కుమార మంగళం, పి.మణి, పి.వెంకటరావు, కె.కుమారి, వై.రాజు, గణేష్, ఎం.సుబ్బా రావు, ప్రకాశరావు, ఎఐటియుసి నాయకులు బూసి వెంకటరావు, ఎస్‌కె.రెహమాన్, పడాల రమణ, కె.సత్యనారాయణ, కె.సత్యాంజనేయ, కాసు బాబు తదితరులు పాల్గొన్నారు.

అనకా పల్లిలో... యుద్ధోన్మాదాన్ని ఖండిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో అనకాపల్లి కూరగాయల మార్కెట్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు వివి.శ్రీనివాసరావు మాట్లాడుతూ అమెరికన్ సామ్రాజ్యవాదం ప్రపంచ దేశాలపై పెత్తనంలో భాగంగానే ఈ యుద్ధం సాగుతోందన్నారు. ఇరాన్‌పై తక్షణం దాడులను ఆపాలని కోరారు. ఈ యుద్ధంతో ప్రపంచ దేశాల్లో, ముఖ్యంగా భారతదేశంలో ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతోందన్నారు. యుద్ధం కారణంగా దేశంలో గ్యాస్ ధరలను కేంద్ర బిజెపి ప్రభుత్వం పెంచిందని, హోటల్స్‌కు గ్యాస్ సరఫరాను కుదించిందని, నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుదలకు కారణమైందని తెలిపారు. చమురు నిక్షేపాల కోసం అమెరికా పన్నుతున్న కుట్రలను ప్రపంచ దేశాలు వ్యతిరేకిస్తున్నాయన్నారు. ఇరాన్‌పై చేస్తున్న దాడుల్లో పసిపిల్లల ప్రాణాలు పోతు న్నాయని తెలిపారు. మోడీ ప్రభుత్వం అమెరికాకు జూనియర్ భాగస్వామిగా మారే చర్యలను విడనాడాలని డిమాండ్ చేశారు.


**దక్షిణ మధ్య రైల్వే**
మమ్మల్ని అనుసరించండి: @SCRRailwayIndia
దక్షిణ మధ్య రైల్వే టెండర్ నోటీసుల వివరాలు మా వెబ్‌సైట్‌లో చూడవచ్చు: www.scr.indianrailways.gov.in

**ఓపెన్ ఈ-టెండర్ నోటీసు నంబర్లు C/E.29/ ఎలక్ట్రిక్/ఎం/ఎస్‌సి/48/OSW-SW/OT/ 2025-26 తేదీ.10.03.2026** PUB/2086

భారత రాష్ట్రపతి తరపున,క్రింద సంతకం చేసిన వ్యక్తి 31.03.2026న 15.00 గంటల వరకు క్రింద ఇవ్వబడిన పని కోసం ఇ-టెండర్‌ను ఆహ్వానిస్తున్నారు.

1. ఇ-టెండర్ నెం.: etenderNo. సి / ఇ.29 / Elec/M/SC/48/OSW-SW/OT/2025-26 etender No.E-M-SC-48-OT-2025-26 పని పేరు: సికింద్రాబాద్ డివిజన్ ఎలక్ట్రికల్ నిర్వహణ విభాగం - (I) భువనగిరి- 8 పడకల RPF నిర్మాణం భోనగిరి - అవుట్ పోస్ట్ వద్ద పురుషుల కోసం బ్యారక్‌లు (ii) DLS/KZJ - DLS/KZJ వద్ద RPF అవుట్ పోస్ట్ భవనం యొక్క అప్‌గ్రేడేషన్ (iii) జమికుంట - CPWI నిర్మాణం JMKT (iv) మణుగూరు వద్ద కార్యాలయం మరియు షెడ్ - పాత టైప్ 1 క్వార్టర్‌ల భర్తీ(B,No.8/1-5&19/1-3=08 యూనిట్లు) & పాత టైప్ II క్వార్టర్‌లు (B.No.3/1-4 =04 యూనిట్లు) కొత్త టైప్-II క్వార్టర్‌లతో MUGR రైల్వే కాలనీలో (v) కారేపల్లి - DKJ-BDCR విభాగం -KRA - టైప్-IV క్వార్టర్ నిర్మాణం (1నం.) SSE/P.Way మరియు Type-III కోసం (1నం.) కారేపల్లిలో JE/Pway కోసం (vi) సంచాలన్ భవన్‌లో ఉన్న పాత లిఫ్ట్‌ల స్థానంలో 8 మంది ప్రయాణీకుల సామర్థ్యం గల 2 లిఫ్ట్‌ల ఏర్పాటు మరియు న్యూ అనెక్స్ భవనంలో 13 మంది ప్రయాణీకుల సామర్థ్యం గల 02 లిఫ్ట్‌ల ఏర్పాటు RSB (vii) చిట్టాపూర్‌లో 6 మంది ప్రయాణీకుల లిఫ్ట్ సామర్థ్యంలో 01 సంఖ్య ఏర్పాటు Running Room (viii) CHZ - కొత్త రకం డిజైన్ RPF నిర్మాణం చెర్లపల్లిలో పోస్ట్-ఆఫీస్ భవనం (ix) సికింద్రాబాద్ - 27 పడకలతో కూడిన TTE విశ్రాంతి గృహం కోసం అదనపు బ్లాక్ (14 పురుష TTEలకు పడకలు మరియు మహిళలకు 13 పడకలు ప్రత్యేక టాయిలెట్లతో కూడిన TTEలు) ACలు, వంటగది, స్టోర్, RO నీరు మరియు ఫర్నిచర్ సదుపాయాలు (x) KHNP- టైప్-II క్వార్టర్ల నిర్మాణం-07 KHNP వద్ద సంఖ్యలు (xi) 5000 చదరపు అడుగుల కొత్త భవనం నిర్మాణం కోసం ప్రతిపాదన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు కోసం సైబర్ సెల్/SCR నుండి చదరపు అడుగులు - విద్యుత్ ఏర్పాట్లు. టెండర్ విలువ : (`) 2,60,40,617.13 EMD : (`) 2,80,200.00 CTF : (`) 0.00 పూర్తి కాలం : 6 నెలలు

1. టెండర్ షరతులు/ఇతర వివరాలు "www.ireps.gov.in" లోని IREPS వెబ్‌సైట్‌లోని టెండర్‌కు సంబంధించిన పత్రాలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు, పాల్గొనవచ్చు మరియు ఏవైనా మార్పులు ఉంటే చూడవచ్చు.
2. టెండర్ నోటీసు సీనియర్ DEE (నిర్వహణ), సికింద్రాబాద్ డివిజన్, సౌత్ సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ కార్యాలయంలో ఉన్న నోటీసు బోర్డులో కూడా ప్రదర్శించబడుతుంది, దీనిని అన్ని పని దినాలలో చూడవచ్చు.
3. ఎటువంటి కారణం చూపకుండా టెండర్‌ను రద్దు చేసే హక్కు రైల్వేకు ఉంది.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, (ఎం) సికింద్రాబాద్

**ఈ-టెండర్ నోటీసు నెం.05-2026 తేదీ: 10-03-2026** PUB/2088

సెనియర్ డివిసియోనల్ ఎంగ్జినీర్ / భారత రాష్ట్రపతి తరపున మరియు ఆయన తరపున సమన్వయం/గుంతకల్ ఈ క్రింది పనులకు ఇ-టెండర్లను ఆహ్వానిస్తుంది ముగింపు తేదీ & సమయం: 06/04/2026 15:00 గంటలకు

1. టెండర్ నంబర్: Engg-GTL-Coord-2034 పని వివరణ : గుంతకల్ డివిజన్: దివ్యాంగజనుల ఏర్పాటు ADEN/Spl కింద స్టేషన్లలో సౌకర్యాలు వర్క్‌స్యాట్ గంట్ కాల్స్ విజిషన్. అడ్వర్ట్ టిస్ట్ వాల్యుయిన్: (`) 2,32,95,474.11ps ఎర్నెస్ట్ మనీ డిపాజిట్: (`) 2,66,500.00ps
2. టెండర్ నంబర్: Engg-GTL-Coord-2035 పని వివరణ : గుంతకల్లు: ఇప్పటికే ఉన్న రన్నింగ్ రూమ్ అనుబంధం-II పై అదనపు అంతస్తును నిర్మించడం ద్వారా ప్రస్తుత రన్నింగ్ రూమ్‌ను పెంచడం భవనంలో ప్రకటించబడిన విలువ : (`) 2,02,86,017.16ps సంపాదన డబ్బు డిపాజిట్ : (`) 2,51,400.00ps
3. టెండర్ నంబర్: Engg-GTL-Central-2026 పని వివరణ: ADEN/GY సబ్ డివిజన్ SW లోని BOX'n షెడ్/C&W షెడ్ కు సమీప రహదారి మరమ్మతులు II: ADEN/GY లోని కాలనీ రోడ్లకు మరమ్మతులు సబ్ డివిజన్ SW III: LC కి మరమ్మతులు- గేట్స్ మరియు కీమాన్/ గ్యాంగ్మాన్ గుడిసెలు ADEN/GY సబ్ డివిజన్. ప్రకటించబడింది. విలువ: (`) 4,07,95,016.92ps ఎర్నెస్ట్ మనీ డిపాజిట్: (`) 3,54,000.00ps
4. టెండర్ నంబర్: Engg-GTL-Central-2037 పని వివరణ : SW I: ADEN/GY సబ్-డివిజన్- సమీపించే మరమ్మతులు వే-సైడ్ స్టేషన్ల కోసం రోడ్లు SW II: ADEN/GY సబ్-డివిజన్ - GY మరియు KMQA SW III వద్ద ట్రాక్షన్ సబ్‌స్టేషన్ కోసం సమీపించే రహదారికి మరమ్మతులు: ADEN/ DHNE పరిధిలోని సిబ్బంది క్వార్టర్లకు మరమ్మతులు అధికారం. ప్రకటించబడిన విలువ : (`) 4,35,91,570.41ps సంపాదన డబ్బు డిపాజిట్ : (`) 3,68,000.00ps
5. టెండర్ నంబర్: Engg-GTL-Central-2038 పని వివరణ : SW I:తుగలి:ప్లాట్‌ఫారమ్‌లను ఉన్నత స్థాయికి పెంచడం SW II: లింగనేనిదొడ్డి: ప్లాట్‌ఫారమ్‌లను ఉన్నత స్థాయికి పెంచడం. SW III: పెండేకల్లు స్టేషన్‌లో ప్లాట్‌ఫారమ్‌లను ఉన్నత స్థాయికి పెంచడం Under Er Sr. DEN/Central/GTL అధికార పరిధి. ప్రకటించబడిన విలువ: (`) 7,16,75,292.05ps సంపాదన డబ్బు డిపాజిట్: (`) 5,08,400.00ps
6. టెండర్ నంబర్: Engg-GTL-Central-2039 పని వివరణ: గుంతకల్ డివిజన్ - జక్కలచెరువులో 03 మీటర్ల వెడల్పు గల FOB నిర్మాణం ప్రతిపాదించబడింది ఇది డెమోన్ / సెంట్రల్ / GTL పరిధిలోకి వస్తుంది అధికార పరిధి. ప్రకటించబడిన విలువ: (`) 2,98,81,187.03ps ఎర్నెస్ట్ మనీ డిపాజిట్: (`) 2,99,400.00ps ఏదైనా కొరిజెండా ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది.

డివిజనల్ రైల్వే మేనేజర్ / వర్క్స్ / గుంటకల్

**ఓపెన్ ఈ-టెండర్ నోటీసు నం. DRM/వర్క్స్/BZA/10/2026 తేదీ.11.03.2026** PUB/2090

భారత రాష్ట్రపతి తరపున, కింద సంతకం చేసిన 15-00 గంటల వరకు మరియు ప్రతి దానికి ఎదురుగా పేర్కొన్న తేదీ వరకు కింది పనుల కోసం ఇ-టెండర్లను ఆహ్వానిస్తుంది.

1. టెండర్ నం: E-07-EAST-BZA-2026 పని పేరు: లింక్ రోడ్ మరమ్మతులు Km.95/3- 5 (లింక్ రోడ్ అందించడం ద్వారా తొలగించబడింది) Km.94/9-11 వద్ద LC 101 వరకు SSE/వర్క్స్/BVRM విభాగంలో CKV స్టేషన్ సమీపంలో. పూర్తయిన కాలం : 06 (ఆరు నెలలు) టెండర్ వాల్యూ : (`) 1,40,75,907/- EMD : (`) 2,20,400/- ముగింపు తేదీ : 31.03.2026
2. టెండర్ నం: E-02-సౌత్-BZA-2026 పని పేరు: BZA డివిజన్- GDR- BZA విభాగం : ADEN/OGL లోని SSE/W/KVZ విభాగంలో వంతెన నం. 501 DN (Rly Km 243/8-10) మరియు బ్యాంకులను బలోపేతం చేయడానికి PSC ద్వారా దెబ్బతిన్న 1x6.10 మీటర్ల RCC స్లాబ్‌ను భర్తీ చేయడం సబ్ డివిజన్. పూర్తయిన వ్యవధి: 12 (పన్నెండు నెలలు) టెండర్ విలువ: (`) 1,92,59,499/- EMD: (`) 2,46,300/- ముగింపు తేదీ: 01.04.2026
3. టెండర్ నం: E-11-నార్త్-BZA-2026 పని పేరు: SW-I) BZA డివిజన్: BZA-VSKP సెక్షన్: బయ్యవరం: ADEN/ Tuni sub - division of Sr.DEN/North/BZA అధికార పరిధిలోని SSE/P.Way/AKP సెక్షన్‌లో UP వైపు చివరి చివరన 750 మీటర్ల CSRతో ఒక అదనపు కామన్ లూప్ లైన్ ఏర్పాటుకు ప్రతిపాదన. (ప్రాజెక్ట్ ఐడి: 11.06.16.25.3.55.001). SW-II) BZA డివిజన్: BZA-VSKP విభాగం: నిడదవోలు జంక్షన్: యార్డ్ SSE/P.Way/TDD విభాగంలోని NDD యార్డ్‌లో పునర్నిర్మాణ పనులు ADEN/RJY sub - division of Sr.DEN/ North/BZA అధికార పరిధి. (ప్రాజెక్ట్ ఐడి: 11.06.16.25.3.55.004). SW-III) గోదావరి పుష్కరాలు -2027 : పర్మనేంట్ & టెంపరేచర్ అన్ని స్టేషన్లలో బుకింగ్ కౌంటర్ల కోసం ఏర్పాట్లు. వాషబుల్ ఆప్రాన్, కోచ్ RJY వద్ద PF నం.6 కోసం నీటి సరఫరా ఏర్పాట్లు (ప్రాజెక్ట్ ఐడి: 11.06.53.25.3.55.018) - ట్రాక్ పోర్షన్. పూర్తి చేసే కాలం : 12 (పన్నెండు నెలలు) టెండర్ విలువ : (`) 7,50,16,857/- EMD : (`) 5,25,100/- ముగింపు తేదీ : 03.04.2026

1) టెండర్ నిబంధనలు/ఇతర వివరాలు పని పేరు యొక్క పూర్తి వివరాలు, పైన పేర్కొన్న పనుల సారూప్యత, అర్హత ప్రమాణాలు మొదలైనవి టెండర్ పత్రాలలో అందుబాటులో ఉన్నాయి "www.ireps.gov.in" పేరుతో నమోదు చేయబడింది.
2) కాబోయే టెండరుదారులు ఏదైనా టెండర్‌కు సంబంధించి మార్పులు/దస్తావేజులు తేదీకి ముందు "www.ireps.gov.in" పేరుతో నమోదు చేయబడతారు.
3) టెండర్ నోటీసు విజయవాడ డివిజన్‌లోని డివిజనల్ రైల్వే మేనేజర్ (వర్క్స్), ఎస్.సి.రైల్వే, విజయవాడ మరియు ADEN సబ్-డివిజనల్ కార్యాలయాలలో ఉన్న నోటీసు బోర్డులో కూడా ప్రదర్శించబడుతుంది, దీనిని చూడవచ్చు.
4) ఎటువంటి కారణం చూపకుండానే టెండర్‌ను రద్దు చేసే హక్కు రైల్వేకు ఉంది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (వర్క్స్), విజయవాడ

**టెండర్ నోటీసు నం: జి/ఇ.29/ట్ర./ టెండర్ నోటీసు/63/2025-26.** PUB/2087

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ ట్రాక్షన్/గుంతకల్ కింది పనులకు ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

టెండర్ నం: GTL-TRD-29-eTN-95- 2025-26 పని పేరు: GTL విభాగం: సహాయక ట్రాన్స్‌ఫార్మర్ (AT) సదుపాయం (i) ప్రతిపాదిత ఇంటర్‌లాకింగ్ మిడ్-సెక్షన్ మ్యాన్డ్ LC గేట్స్ LC నం.19 (VKI-YLK) & LC నం.21 (CCI- MGB) & LC నం.125 (ZPL-PSPY), (ii) మిడ్-సెక్షన్ యొక్క ప్రతిపాదిత ఇంటర్‌లాకింగ్ మ్యాన్డ్ LC గేట్లు (4 సంఖ్యలు) [LC-31 (KHT- RCG), LC-34 (RCG-YPD), LC-42 (YPD-RU) & LC-76 (TAT-KBA)] మరియు (iii) ప్రతిపాదిత ఇంటర్‌లాకింగ్ మిడ్-సెక్షన్ మ్యాన్డ్ LC గేట్స్ (3 సంఖ్యలు)[LC-6 (VDD-NDZ), LC-39 (YPD-RU) & LC-31 (MGB-KCM)] సుమారు విలువ : (`) 73,08,654/- EMD : (`) 1,46,200/-

టెండర్ ముగింపు తేదీ & సమయం: 01.04.2026 మధ్యాహ్నం 3:00 గంటలకు
గమనిక: 1. టెండర్ డాక్యుమెంట్‌ను టెండరుదారులు www.ireps.gov.in నుండి ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. టెండర్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి http://www.ireps.gov.in సవరణ ఉంటే ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, ట్రాక్షన్, గుంతకల్

**ఓపెన్ టెండర్ నోటీసు నం: B-E29-TRD-TNDR-46-2025-26 తేదీ:10.03.2026** PUB/2089

పని పేరు: AT సబ్‌స్టై అండ్‌యాస్ సోసైట్ టేడ్ OHE కిమీ వద్ద 66/42-44, 83 కిమీ 73 / 34-36, 86 కిమీ వద్ద మిడ్ సెక్షన్ మ్యాన్‌డ్ LC గేట్ల ఇంటర్‌లాకింగ్ కోసం మార్పులు విజయవాడ డివిజన్‌లోని GDV- BVRM విభాగంలోని Km 87/8-10 వద్ద 76/29-31 & 95. ప్రకటించిన .విలువ : (`) 44,44,626.00 పూర్తి వ్యవధి: 12 నెలల బిడ్ సెక్యూరిటీ (EMD) : (`) 88,900/- ముగింపు తేదీ : 02.04.2026 టెండర్ ధర ఫారం: లేదు

పూర్తి వివరాలు మరియు షరతుల కోసం " www.ireps.gov.in " సైట్‌ను సందర్శించండి
గమనిక: ప్రారంభ తేదీ సెలవుదినం అయితే, టెండర్ తదుపరి పని దినాన తెరవబడుతుంది.


సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ట్రడీ/ విజయవాడ

A2644

టెండర్‌కు సంబంధించిన మరిన్ని నిబంధనలు / వివరాలు తెలుసుకోవడానికి మరియు టెండర్ పత్రాలు డౌన్‌లోడ్ చేసుకోవడానికి దయచేసి క్రింది వెబ్‌సైట్లను సందర్శించండి: https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in


# గ్యాస్ సంక్షోభం

వాణిజ్య సిలిండర్ల ఫిల్లింగ్ పూర్తిగా నిలిపివేత
నిల్వల మేరకు అరకొరగా సరఫరా
అందరికీ అందని సిలిండర్లు
ఇదే పరిస్థితి కొనసాగితే నేడో రేపో ఒక్కొక్కటిగా మూత
సమస్య పరిష్కరించాలంటూ జేసీని కలిసిన హోటళ్ల అసోసియేషన్ ప్రతినిధులు



**విశాఖపట్నం, మార్చి 12 (నేటి మనదేశమ్) :** వాణిజ్య సిలిండర్ల సరఫరా నిలిపివేయాలని కేంద్రం స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో విశాఖపట్నంలో ఏకంగా ఆ సిలిండర్ల ఫిల్లింగ్‌నే ఆపేశారు. నిల్వలు ఉన్నంత మేరకు గ్యాస్ ఏజెన్సీలకు, వారి నుంచి ముఖ్యమైన ఖాతాదారులకు మాత్రమే అవి అందుతున్నాయి. ఇంతకు ముందులా అడిగిన వ్యాపారులందరికీ వాణిజ్య సిలిండర్లు ఇవ్వడం లేదు. డీలర్లకు మంగళవారం నుంచే పూర్తిగా ఆపేశారు. కొందరికి బుధవారం అరకొరగా ఇచ్చారు. గురువారం నుంచి ఇక అవి కూడా ఉండవని చెబుతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే నగరంలోని హోటళ్లు ఒక్కొక్కటిగా మూతపడే పరిస్థితి వస్తుంది. దీనిని తప్పించడం కేంద్రం మినహా ఇంకెవరి వల్ల కాదని వ్యాపార వర్గాలు పేర్కొంటున్నాయి. విశాఖపట్నంలో పెద్ద హోటళ్లు, రెస్టారెంట్లు, చిన్న హోటళ్లు, మెస్‌లు, రోడ్డు పక్కన టిఫిన్ దుకాణాలన్నీ కలిపి సుమారు రెండు వేల వరకు ఉన్నాయి. వాటికి సగటున రోజుకు నాలుగు వేల వాణిజ్య గ్యాస్ సిలిండర్లు అవసరం. ఆ మేరకు సరఫరా జరిగితేనే అన్ని హోటళ్లు, రెస్టారెంట్లు నడుస్తాయి. ప్రస్తుతం కొందరి వద్ద అరకొరగా ఉన్న నిల్వలను వారికి ముఖ్యమైన హోటళ్లకు అంటే...రెగ్యులర్‌గా తీసుకుంటూ, వెంటనే బిల్లులు ఇచ్చే వారికి మాత్రమే అందిస్తున్నారు. అవి కూడా ఎనిమిది అవసరమైన చోట నాలుగు, ఐదు అడిగిన వారికి రెండు చొప్పున ఇస్తున్నారు. మిగిలిన వారికి అవి కూడా అందడం లేదు. ఒక స్థాయి కలిగిన హోటళ్లు, రెస్టారెంట్లు కొద్దిమొత్తంలో అంటే రెండు రోజులకు సరిపడా గ్యాస్ సిలిండర్లను అందుబాటులో ఉంచుకుంటాయి. ప్రస్తుతం సరఫరా ఆగిపోవడంతో అవి కూడా అయిపోవస్తున్నాయి. గురువారం నుంచి సిలిండర్లు ఇవ్వకపోతే హోటళ్లను నడపలేని పరిస్థితి ఉంది.

**అందుబాటులో 1.08 లక్షల డొమెస్టిక్ సిలెండర్లు**

జిల్లా అధికారుల సమాచారం ప్రకారం వాణిజ్య సిలిండర్ల ఫిల్లింగ్ ఆగిపోయింది. కేవలం డొమెస్టిక్ సిలిండర్లు మాత్రమే ఫిల్లింగ్ చేస్తున్నారు. జిల్లాలో ప్రస్తుతం 1.08 లక్షల డొమెస్టిక్ సిలిండర్లు అందుబాటులో ఉన్నాయి. ఏ రోజుకారోజు అదనంగా వస్తాయి. జిల్లాలో మొత్తం 62 గ్యాస్ ఏజెన్సీలు ఉండగా 9 లక్షల మంది గృహ వినియోగదారులు ఉన్నారు. వారిలో రోజుకు 20 నుంచి 25 వేల మంది సిలిండర్లు బుక్ చేసుకుంటారు. ప్రస్తుతానికి డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల సరఫరాకు ఇబ్బంది లేదు. అయితే ఒకసారి గ్యాస్ డెలివరీ తీసుకున్న తరువాత వెంటనే మళ్లీ బుకింగ్ కాదు. రెండో సిలిండర్ బుకింగ్ కనీసం 25 రోజుల సమయం తీసుకోవాలి. అదే డబుల్ సిలిండర్లు ఉన్నట్టయితే 30 రోజులలోపు బుక్ చేసుకునేందుకు అవకాశం ఉండదు. ఇప్పుడు వినియోగదారులకు ఆ సమాచారం కూడా మెసేజ్ రూపంలో పంపుతున్నారు. మీరు ఫలానా తేదీ తరువాతే గ్యాస్ బుక్ చేసుకోవాలని స్పష్టంగా చెబుతున్నారు.

**జేసీని కలిసిన హోటళ్ల అసోసియేషన్ ప్రతినిధులు**

వాణిజ్య సిలిండర్ల సరఫరా ఆగిపోవడంతో, తమ వ్యాపారాలు మూతపడతాయని, సుమారు రెండు లక్షల మంది ఉపాధి కోల్పోతారని, తక్షణమే గ్యాస్ సరఫరాకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ విశాఖపట్నం హోటల్ మర్చంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు బుధవారం సాయంత్రం జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరిని కలిశారు.

డిమాండ్ మేరకు కాకపోయినా సగమైనా ఇవ్వాలని, లేదంటే వ్యాపారాలు ఆగిపోవడంతో పాటు, ప్రజలు, పర్యాటకులు కూడా ఇబ్బందిపడే పరిస్థితి వస్తుందని అసోసియేషన్ అధ్యక్షులు బాలకృష్ణ తెలిపారు.

**ఆస్పత్రులు, హాస్టళ్లకు డొమెస్టిక్ సిలిండర్లు**

ఆస్పత్రులు, ప్రభుత్వ హాస్టళ్లకు ఇప్పటివరకు వాణిజ్య సిలిండర్లనే అందించేవారు. ఇప్పుడు అవి అందుబాటులో లేకపోవడం, ఆయా సంస్థలు ముఖ్యమైనవి కావడంతో వాటికి డొమెస్టిక్ సిలిండర్లు ఇవ్వాలని పైనుంచి ఆదేశాలు రావడంతో జిల్లా అధికారులు ఆ మేరకు చర్యలు చేపడుతున్నారు.

# తిరుపతిలో వైసీపీ ఆవిర్భావ వేడుకలు



**తిరుపతి, మార్చి 12 (నేటి మనదేశమ్) :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం సందర్భంగా తిరుపతిలోని మారుతినగర్ క్యాంపు కార్యాలయంలో పార్టీ జెండాను మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. గత 15 ఏళ్లుగా, అధికారం ఉన్నా లేకున్నా, ప్రజల పక్షంలో పోరాటం కొనసాగిస్తూ, రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. ప్రత్యర్థులు చెప్పిన అబద్ధాలతో ప్రజలను మోసం చేశారని తెలిపారు.

బ్యాంకుల్లో ఒక్క మహిళ కని పించదు, వ్యాపారస్తులు దుకాణాలు మూసుకుంటున్నారని ఆగ్రహించారు. కేంద్రం ఇచ్చిన అప్పులన్నీ ఏమై పోతున్నాయో తెలియదని, పోలవరం అభివృద్ధి లేదని, రాయలసీమ అభివృద్ధి లేదని పేర్కొన్నారు. పెట్టుబడులు అన్ని అమరావతిలోనే పెట్టబడుతున్నాయన్నారు. 1978 నుంచి ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్నా ఇంత దారుణమైన ప్రభుత్వం ఎప్పుడూ చూడలేదన్నారు.

# ఎన్నికలెప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలి



**వినుకొండ, మార్చి 12 (నేటి మనదేశమ్) :** స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలని, ఎమ్మెల్యేలు పనితీరును మరింత మెరుగుపరుచుకుని ప్రజల మన్ననలు పొందాలని పల్నాడు జిల్లా ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఎస్పీకి సిఎం చంద్రబాబు సూచించారు. పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లాలోని ఏడు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, కలెక్టర్ కృతికా శుక్ల, ఎస్పీ బి.కృష్ణారావుతో సిఎం బుధవారం సమీక్షించారు. శాంతి భద్రతలు పరిరక్షణ, జిల్లా సమగ్రాభివృద్ధి, నియోజకవర్గాల వారీగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సిఎం సమీక్షించారు. జిల్లాను రాష్ట్రంలో ముందు వరుసలో ఉంచేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు సంయుక్తంగా పనిచేయాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. అభివృద్ధి పనులు వేగవంతం చేయాలన్నారు.

# పౌర సేవల్లో పల్నాడుకు 2వ స్థానం



**పల్నాడు జిల్లా, మార్చి 12 (నేటి మనదేశమ్) :** ప్రజలకు పౌర సేవలు అందించడంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ ప్రకారం పల్నాడు జిల్లాకు రెండవ స్థానం లభించిందని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా తెలిపారు. ప్రధానంగా అన్నా క్యాంటీన్ల నిర్వహణ, ఆర్టీసీ బస్సు ప్రయాణ వసతి, రైతులకు విత్తనాల పంపిణీ, వైద్య సేవలు, మహిళలపై నేరాల నివారణ తదితర 39 రకాల సేవలపై చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణలో జిల్లా మెరుగ్గా పనిచేసిందన్నారు. ప్రజల సంతృప్త స్థాయి డిసెంబరులో 68.1 శాతం ఉండగా 5.4 శాతం వృద్ధితో 73.50 శాతానికి పెరిగిందన్నారు.

# వరల్డ్ పారా అథ్లెటిక్స్ లో కాంస్యంతో మెరిసిన గౌతమ్



**విజయనగరం, మార్చి 12 (నేటి మనదేశమ్) :** న్యూ ఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం వేదికగా మార్చి 8 నుండి 13 వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వరల్డ్ పారా అథ్లెటిక్స్ గ్రాండ్ ప్రిక్స్ -2026 పోటీలలో భారతదేశం తరపున పాల్గొన్న విజయనగరం జిల్లాకు చెందిన పారా అథ్లెట్ కరణం గౌతమ్ (౬-12 కేటగిరి ) 100 మీటర్ల పరుగులో కాంస్య పతకం సాధించారు. ఇది అంతర్జాతీయ వేదిక మీద జిల్లాకు దక్కిన గౌరవమని జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ గౌరవధ్యక్షులు కె.దయానంద్ ఆనందం వ్యక్తం చేసారు. వరల్డ్ పారా అథ్లెటిక్స్ గ్రాండ్ ప్రిక్స్ పోటీలకు భారత్ నుండి ఆరుగురు (6) పారా క్రీడాకారులు ఎంపిక కాగా అందులో విజయనగరం జిల్లాకు చెందిన కరణం గౌతమ్ ఒకరని తెలిపారు. ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచి కాంస్యం గెలుచుకున్న గౌతమ్ అంతర్జాతీయ వేదికపై జిల్లా కీర్తిని మరింతగా పెంచాడని అన్నారు. ఇదే స్ఫూర్తి తో భవిష్యత్ లో దేశానికి మరిన్ని విజయాలు అందించాలని ఆకాంక్షించారు.

# పోలీస్ స్టేషన్లకు పదో తరగతి ప్రశ్నపత్రాలు



**రామచంద్రపురం,మార్చి 12 (నేటి మనదేశమ్) :** కె.గంగవరం మండలానికి సంబంధించిన పదో తరగతి ప్రశ్నాపత్రాలను ఎంఇఒ ఆంజ నేయులు, చీఫ్ సూపరింటెం డెంట్ ఖాజా మొహిద్దీన్, కస్టోడియన్లు సుబ్రహ్మణ్యం, అరుగుల శ్రీనివాసరావు సమక్షంలో పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎస్ఐ సోమేంద్ర ప్రశ్నాపత్రాలను స్టేషన్‌లో భద్ర పర్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో సెక్షన్ 144 అమల్లో ఉంటుందని, పరీక్షలు జరుగుతున్న సమయంలో పరీక్షా కేంద్రాల వద్దకు అనుమతి లేని వ్యక్తులు చేరకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుంటారని అన్నారు.

# ప్రత్తిపాడు మండలంలో పెద్దపులి ప్రత్యక్షం

**ప్రత్తిపాడు, మార్చి 12 (నేటి మనదేశమ్) :** ప్రత్తిపాడు కొంతకాలంగా అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం, పోలవరం జిల్లా రాజవొమ్మంగి మండలం, ఏలేశ్వరం మండలం ఏలేరు పరీవాహక ప్రాంతంలో సంచరిస్తున్న పులి బుధవారం నాటికి కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలంలోకి ప్రవేశించిందని ఏలేశ్వరం ఫారెస్ట్ రేంజ్ అధికారులు తెలిపారు. ప్రత్తిపాడు మండలం దారపల్లి అటవీ ప్రాంతం పరిసరాల్లో అటవీ అధికారులు పెద్దపులిని గుర్తించారు. అది ప్రత్తిపాడు, శంఖవరం మండలాల్లో సంచరిస్తుందా, లేదా అనకాపల్లి జిల్లా వైపు వెళుతుందా అనే అంశంపై ఉత్కంఠ నెలకొంది. పులి కదలికలపై శాటిలైట్ ట్యాగ్ ద్వారా అటవీ నిపుణుల బృందాలు నిఘా పెట్టాయి. ప్రత్తిపాడు మండలంలోకి పులి ప్రవేశించడంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. సమీప ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ తెలిపారు.

## పల్నాడు జిల్లాకు రూ.135.48 కోట్లు



**పల్నాడు మార్చి 12 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :**పల్నాడు జిల్లాలో అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం మూడో విడత నిధులు శుక్రవారం రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. జిల్లాలో 2,40,530 మంది రైతులకు రూ.135.48 కోట్ల ఆర్థిక సహాయం అందనున్నట్లు కలెక్టర్ కృతిక శుక్లా గురువారం తెలిపారు ఈ విడతలో రైతులకు రూ.6,000ల చొప్పున జమ అవుతుందన్నారు. రైతులు ఈ నిధులను తదుపరి పంట సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు వంటి వ్యవసాయ అవసరాలకు వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

## వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**16వ వసంతంలోకి అడుగుపెట్టిన పార్టీ..**

**పేర్ని కిట్టు ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు.**



**మచిలీపట్నంమార్చి 12 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** కృష్ణాజిల్లా మచిలీపట్నం కృష్ణా జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గురువారం కోలాహలంగా మారింది. వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని, పార్టీ నాయకులు పేర్ని కిట్టు (పేర్ని కృష్ణమూర్తి) ఆధ్వర్యంలో వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. పార్టీ స్థాపించి విజయవంతంగా 15 ఏళ్లు పూర్తి చేసుకుని, 16వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన శుభసందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు.
ఈ సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నేతలు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం నగర మేయర్, స్థానిక కార్పొరేటర్లు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ శ్రేణుల నినాదాలతో కార్యాలయ ప్రాంగణం మారుమోగింది. పేర్ని కిట్టు ప్రసంగం పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు కార్యకర్తలు పడుతున్న శ్రమను పేర్ని కిట్టు కొనియాడారు. ప్రజల పక్షాన నిలబడి పోరాడటమే వైఎస్ఆర్సిపి లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. వందలాది మంది అభిమానుల సమక్షంలో జరిగిన ఈ వేడుకలు మచిలీపట్నంలో వైఎస్ఆర్సిపి కేడర్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి.

## భార్యాభర్తలపై దాడి..

**వైకాపా నేతలపై చర్యలు తప్పవు: ఎమ్మెల్యే అమిలినేని**



**కళ్యాణదుర్గం మార్చి 12 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** వైకాపా నేతల దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న భార్యాభర్తలను గురువారం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పరామర్శించారు. వారికి మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సాయం అందజేశారు. వివరాల్లోకి వెళితే.. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం కడదరకుంట గ్రామానికి చెందిన తెదేపా రేషన్ డీలర్ ఎర్రపరెడ్డి, ఆయన భార్య మంజులకు రెండు రోజుల క్రితం వైకాపా నేతలకు మధ్య గొడవ జరిగింది. దీంతో వైకాపా నేతలు వారిద్దరిపైనా దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన ఎర్రపరెడ్డి, మంజుల స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు వారిని పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైకాపా నేతలు కేవలం రాజకీయ కక్ష సాధింపులతోనే ఇలాంటి దారుణాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. భార్యాభర్తలపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## తాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి



**మేదరమెట్ల మార్చి 12 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** మండలంలో తాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎంపీపీ సాదినేని ప్రసన్నకుమారి అన్నారు. గురువారం కొరిశపాడులోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన ఈ సమావేశానికి ఎంపీపీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని తాగునీటి అవసరాలను తీర్చేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు.. తమ శాఖల్లోని పురోగతిని వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు వెంకటరమణ, ఎంపీడీవో రాజ్యలక్ష్మి, ఆర్టీసీ డీఎం రామ్మోహనరావు, అధికారులు పాల్గొన్నారు.

# పదిలం’ గా “పది” పరీక్షలు నిర్వహిస్తాం

**జిల్లాలోని మూడు డివిజన్ల లో పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి.**
**మెరుగైన స్థానంలో కృష్ణా జిల్లాను నిలబెడతాం.**
**ఈనెల 16వ తేదీ నుండి ఏప్రిల్ ఒకటి వరకు “పది” పరీక్షల నిర్వహణ.**
**కృష్ణా జిల్లా విద్యాశాఖ అధికారి యు వి సుబ్బారావు.**



**మచిలీపట్నంమార్చి 12 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** పదవ తరగతి పరీక్షలు ఈనెల 16వ తేదీ నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు నిర్ణయించిన షెడ్యూల్ మేరకు నిర్వహించడం జరుగుతుందని కృష్ణాజిల్లా డీఈవో యువి సుబ్బారావు గురువారం తనను కలిసిన మీడియా ప్రతినిధులతో తెలిపారు. పదవ తరగతి పరీక్షలు పారదర్శకంగా నిర్వహిస్తామని, పరీక్షలకు కావలసిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

మూడు డివిజన్ల లో ఏర్పాట్లు పూర్తి:

కృష్ణాజిల్లాలో మూడు డివిజన్ల యిన మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు,డివిజన్ల లో పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు, పరీక్షా నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డీఈవో తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు తమ హాల్ టికెట్లను చూపి ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో వారి ఇంటి వద్ద నుండి పరీక్షా కేంద్రం వరకు, తిరిగి పరీక్షా కేంద్రం నుండి ఇంటికి చేరడానికి ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం చేయవచ్చని తెలిపారు. వారి హాల్ టికెట్లు చూపించి ఈ ప్రయాణం చేయవచ్చన్నారు. వందరోజుల యాక్షన్ ప్లాను సత్ఫలితాలు ఇస్తుంది: కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశానుసారం

గత సంవత్సరము నవంబర్ చివర్లో ప్రారంభించిన 100 రోజుల యాక్షన్ ప్లాన్ సత్ఫలితాలు ఇస్తోందని, ఇది తన ప్రగాఢ విశ్వాసం అని డిఈఓ తెలిపారు. జిల్లాలో అన్ని డివిజన్ల లో ఈ వంద రోజుల్లో దాదాపు అన్ని పాఠశాలలను పర్యవేక్షించడం జరిగిందని గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరము మెరుగైన ఫలితాలు సాధిస్తామని సుబ్బారావు ధీమా వ్యక్తం చేశారు.వంద రోజులు యాక్షన్ ప్లాన్ వల్ల విద్యలో వెనుకబడ్డ విద్యార్థులను ప్రత్యేకంగా గుర్తించి, వారికి ప్రత్యేక శిక్షణ తరగతులు ఇవ్వడం జరిగిందని, తద్వారా ఉత్తమ ప్రతిభావంతులైన విద్యార్థులుగా తయారు చేయడమే లక్ష్యంగా పనిచేయడం జరిగిందన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఈ 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగస్వాములై అంకితభావంతో పని చేసినందుకు డీఈవో అభినందించారు. అలాగే జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు కూడా వంద రోజులు యాక్షన్ ప్లాన్ చిత్తశుద్ధితో అమలు జరిగేలాగా కృషి చేయడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో జిల్లాను మెరుగైన ఫలితాలు సాధించే దిశగా జిల్లాగా నిలబెట్టాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్లు పూర్తి:

జిల్లాలో మచిలీపట్నం డివిజన్లో 173 పాఠశాలలు, గుడివాడ డివిజన్లో 118 పాఠశాలలు, ఉయ్యూరు డివిజన్లో 120 పాఠశాలలు మొత్తం జిల్లాలో 411 పాఠశాలలు పరీక్షా కేంద్రాలుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కేంద్రాలలో మచిలీపట్నం డివిజన్ నుండి 7,692 మంది రెగ్యులర్ విద్యార్థులు, 264 మంది ప్రైవేటు విద్యార్థులు మొత్తం 7,956 మంది పరీక్షకు హాజరవుతున్నట్లుగా తెలిపారు. ఈ డివిజన్లో 13 స్టోరేజ్ పాయింట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గుడివాడ డివిజన్లో 118 పరీక్ష కేంద్రాల్లో 6,462 మంది రెగ్యులర్ విద్యార్థులు, 341 మంది ప్రైవేట్ విద్యార్థులు కలిపి మొత్తం 6,803 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నట్లుగా తెలిపారు. ఈ డివిజన్లో తొమ్మిది స్టోరేజ్ పాయింట్లు ఏర్పాటు చేసినట్లుగా చెప్పారు. ఉయ్యూరు డివిజన్లో 120 పరీక్షా కేంద్రాలలో 7,142 మంది రెగ్యులర్ విద్యార్థులు, 331 మంది ప్రైవేట్ విద్యార్థులు మొత్తం 7473 మంది పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్నట్లుగా తెలిపారు. ఈ డివిజన్లో 07 స్టోరేజ్ పాయింట్లు ఏర్పాటు చేశామన్నారు. కృష్ణాజిల్లాలో మొత్తం 22,232 మంది విద్యార్థినీ విద్యార్థులు పదో తరగతి పరీక్షకు హాజరవుతున్నట్లుగా తెలియజేశారు. జిల్లాలో మొత్తం 29 స్టోరేజ్ పాయింట్ల నుండి ప్రశ్నాపత్రాలు, గోప్యమైన సామాగ్రి పంపిణీ కోసం 10 రూట్లు గుర్తించి 20 మంది రూట్ అధికారులను నియమించినట్లు తెలిపారు. 55 సి క్యాటగిరి సెంటర్లను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించామన్నారు. 205 మంది చీఫ్ సూపరింటెండెంట్ లను, 205 మంది డిపార్ట్మెంట్ అధికారులను, ఇంకనూ అదనపు చీఫ్, డిపార్ట్మెంట్ అధికారులను నియమించినట్లుగా తెలిపారు. సమస్యాత్మక కేంద్రాల కొరకు 51 మంది అదనపు జాయింట్ కస్టోడియన్ లని నియమించినట్లుగా తెలిపారు.1,562 మంది ఇన్విజిలేటర్లు పదవ తరగతి పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. విద్య రెవెన్యూ పోలీస్ శాఖ అధికారుల సమన్వయంతో 5 ఫ్లయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేశామన్నారు. పరీక్షా కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఏ విధమైన కాపీయింగ్ చర్యలు చేపట్టకుండా ఇన్విజిలేటర్లు పారదర్శకంగా పనిచేయాలని, ఏదైనా కేంద్రంలో అనుకోని అవాంఛనీయ సంఘటనలు జరిగితే సంబంధిత చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ అధికారి, ఇన్విజిలేటరు పూర్తి బాధ్యత వహించాలన్నారు. సంబంధిత పాఠశాలలపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. విద్యార్థులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా త్రాగునీటి వసతి ఏర్పాటు చేసినట్లు, ఆయా పరీక్షా కేంద్రాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తాను కూడా జిల్లా వ్యాప్తంగా పాఠశాలలను పరిశీలించడం జరుగుతుందని, ఆకస్మిక పర్యటనలు చేస్తానని తెలిపారు. నిర్దేశించిన టైం టేబుల్ ప్రకారం ప్రతిరోజు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:45 వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థులు 50 నిమిషాల ముందే ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని డీఈవో అన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అలజడులు అసాంఘిక సంఘటనలు జరగకుండా పరీక్షలు పారదర్శకంగా నిర్వహించేలాగా ఆయా సెంటర్ల సిబ్బంది పూర్తి బాధ్యత వహించి జిల్లాను మంచి స్థానంలో నిలబెట్టాలని సిబ్బందికి సుబ్బారావు సూచించారు. విద్యార్థులు ఆందోళన చెందకుండా, ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా “పది” పరీక్షలు వ్రాయాలని వారికి శుభాభినందనలు తెలిపారు.

## పర్యటన పకడ్బందీగా పూర్తి చేసి విజయవంతం చెయ్యాలి....

**సంయుక్త కలెక్టర్ ఎం నవీన్**



**మచిలీపట్నంమార్చి 12 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** ఈనెల 13వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృష్ణాజిల్లా గన్నవరం మండలం సూరంపల్లి గ్రామం మాదాల వారిగూడెం లో మూడో విడత పిఎం కిసాన్.... అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం నిధులను విడుదల చేసే కార్యక్రమంలో పాల్గొంటున్న నేపథ్యంలో గురువారం సంయుక్త కలెక్టర్ సూక్ష్మ నీటి సేద్యం పథకం రాష్ట్ర అదనపు సంచాలకులు ఎం వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉద్యాన శాఖ అదనపు సంచాలకులు సిబి హరినాథ్ రెడ్డి లతో కలిసి జిల్లా అధికారులతో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై సమీక్షించారు. అనంతరం జెసిబి తో భూమి చదును చేసే కార్యక్రమాన్ని సంయుక్త కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా చేయాలన్నారు. ముఖ్యమంత్రి ముఖాముఖి మాట్లాడే రైతుల జాబితాను నిర్ధారించాలన్నారు ప్రజా వేదిక ముఖ్యమంత్రి కార్యాలయ బృందంతో సమన్వయం చేసుకొని సిద్ధం చేయాలన్నారు. పార్కింగ్ వద్ద గాని, ప్రధాన వేదిక ప్రజా వేదిక వద్ద గాని, పార్కింగ్ వద్ద గాని, ముఖ్యమంత్రి ప్రయాణించే మార్గంలో రహదారి ఎగుడు దిగుడు లేకుండా భూమిని చదును చేయించే పనులు పూర్తి చేయాలన్నారు. అప్రోచ్ రహదారులు, అవసరమైన చోట్ల రాంపులు ఏర్పాటు చేయాలన్నారు. ముళ్లపొదలు వంటివి తొలగించాలన్నారు కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు, రైతులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా మంచినీరు, మజ్జిగ, అల్పాహారము అందజేయడంతోపాటు సంచార మరుగుదొడ్లు అన్ని సజావుగా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రజలకు అందజేసే ఆహార పదార్థాలను ఒకసారి తనిఖీ చేయాలన్నారు. ఎన్ డి ఆర్ ఎఫ్ ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న హెలిపాడు వద్ద, రైతులతో ముఖాముఖి ప్రదేశం వద్ద, ప్రజా వేదిక ప్రదేశంలో ప్రదర్శనశాలలు గ్రీన్ రూము వద్ద అంతర్జాల సౌకర్యం ప్రజావుగా ఏర్పాటు చేయాలన్నారు.

ముఖ్యమంత్రి ప్రయాణించే మార్గంలో గ్రీన్ రూమ్ వద్ద, వేదిక వద్ద తదితర అవసరమైన చోట్ల బ్యారికెటింగ్ చేయాలన్నారు. రాత్రి సమయంలో కార్యక్రమం జరుగుతున్న దృష్ట్యా కాంతికి ఎలాంటి లోటు లేకుండా విద్యుత్ దీపాలు బాగా వెలగేటట్టు చూడాలన్నారు. విద్యుత్ సరఫరా లో ఎలాంటి లోటు లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా అయ్యేలా చూడాలన్నారు. ముఖ్యమంత్రి ప్రయాణించే మార్గంలో ప్రజావేదిక వద్ద చెత్తాచెదారాలు గాని, పారి సజావుగా నిర్వహించాలని ముఖ్యమంత్రి ప్రయాణించే మార్గంలో అవసరమైన చోట్ల సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు అగ్ని ప్రమాదాలు నివారించేందుకు అగ్నిమాపక యంత్రాలు, వాహనము అందుబాటులో ఉంచాలన్నారు చెట్ల మధ్యలో కార్యక్రమం జరుగుతున్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పాములు పట్టే వారిని సిద్ధంగా ఉంచాలని, తేనేతుంటే తొలగించాలని తొలగించాలని చుట్టాలను తేనె తుట్టెలను తొలగించాలన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రాకముందే మూడు గంటలకల్లా రైతులందరూ ప్రజావేదికకు చేరుకునేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రకృతి వ్యవసాయం, ఆక్వా కల్చర్, పశుసంవర్ధకం, ఉద్యాన శాఖల ప్రదర్శనశాలలు ఏర్పాటు చేయాలన్నారు కార్యక్రమానికి వచ్చే రైతులు ప్రజల నుండి ఏమైనా అర్జీలు ఉంటే తీసుకోవడానికి ఒక మీకోసం కౌంటర్ ను విభాగాన్ని ఏర్పాటు చేయాలన్నారు అనంతరం సంయుక్త కలెక్టర్ జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు భద్రతాధికారులు కృష్ణారావు, శాంతి కుమాకుమార్ తో కలసి వేదిక ఏర్పాటు పనులు ప్రజావేదిక ఏర్పాటు పనులు రైతుల ముఖాముఖి ప్రదేశాలను పరిశీలించారు ఈ పర్యటనలో సంయుక్త కలెక్టర్ జిల్లా ఎస్పీ వెంట అదనపు ఎస్పీ లు వివి నాయుడు సత్యనారాయణ రాష్ట్ర ఉద్యాన శాఖ సంయుక్త జేడి పుల్లారెడ్డి విజిలెన్స్ అధికారి పోతురాజు జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి, డిపిఓ డాక్టర్ జె.అరుణ, డీఎస్ఓ మోహన్ బాబు, డిఎంహెచ్వో డాక్టర్ యుగంధర్ డ్వామా పిడి శివ ప్రసాద్, ఉద్యాన అధికారి జే జ్యోతి డిఎస్ఓ మోహన్ బాబు, జిల్లా పశుసంవర్ధక అధికారి చిన్న నరసింహులు, జిల్లా అగ్నిమాపక అధికారి ఏసురత్నం, మత్స్యశాఖ జేడీలు లాల్ మొహమ్మద్, అయ్యా నాగరాజా, ఆర్ అండ్ బి ఈ లోకేష్ ఎన్టీఆర్ వైద్య సేవల ట్రస్ట్ డిసి డాక్టర్ సతీష్, డిప్యూటీ సీఈవో కన్నమ నాయుడు డిప్యూటీ సీఈఓ ఆనంద్ కుమార్ సోమశేఖర్ పంచాయతీరాజ్ పంచాయతీరాజ్ ఎస్ ఈ రమణ రావు, మెప్మా పీడీ సాయిబాబు, మార్కెటింగ్ ఎడి నిత్యానందం, డి సి ఓ చంద్రశేఖర్,ఎన్ఐసి అధికారి ఫణి కుమారు డి.ఎస్.పి శ్రీనివాసరావు తహసిల్దారు గన్నవరం తహసిల్దారు శివయ్య తదితర అధికారులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాల సాగును వారసత్వ సంపదగా పరిరక్షించాలి



**చింతపల్లి మార్చి 12 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** గిరిజన రైతులు చిరుధాన్యాల సాగును వారసత్వ సంపదగా పరిరక్షించి, విస్తీర్ణాన్ని పెంచాలని చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ఏడీఆర్ డాక్టర్ అప్పలస్వామి అన్నారు. గురువారం చింతపల్లి మార్కెట్ కమిటీ ఆవరణలో చిరుధాన్యాలపై ప్రత్యేక సదస్సు జరిగింది. రాగి మేళా పేరిట నిర్వహించిన ఈ కార్యక్రమానికి చింతపల్లి సబ్ డివిజన్ పరిధిలోని కొయ్యూరుగూడెం, కొత్తవీధి, చింతపల్లి మండలాలకు చెందిన గిరిజన రైతులు హాజరయ్యారు. వర్షాభావ పరిస్థితులను చిరుధాన్యాలు తట్టుకుంటాయని, వీటి సాగును పెంచడం ద్వారా రైతులకు ఆదాయం రెట్టింపు అవుతుందని శాస్త్రవేత్తలు వివరించారు. చిరుధాన్యాల్లో లభించే పోషకాలు ఎగుమతులకు అనువైన రకాలు, విలువ ఆధారిత ఉత్పత్తులు వంటి అంశాలపై ప్రదర్శనలు నిర్వహించి, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి వ్యవసాయ శాఖ ఏడీ తిరుమలరావు, వ్యవసాయాధికారులు మధుసూదనరావు, గిరిబాబు, మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ కిలో ఊర్మిళ, కూటమి నాయకులు, శాస్త్రవేత్తలు, మూడు మండలాల వ్యవసాయాధికారులు సిబ్బంది రైతులు పాల్గొన్నారు. అనంతరం పలు కంపెనీలకు చెందిన యంత్రాలు, ఆధునిక పనిముట్లను ఇక్కడి క్షేత్రంలో ప్రదర్శించారు.

## ఆక్వా వ్యర్థాలతో నీరు కలుషితం..

**గ్రామస్థుల ఫిర్యాదు**



**కాకినాడ మార్చి 12 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** కరప మండలం సిరిపురం గ్రామంలో ఆక్వా చెరువుల వ్యర్థ జలాలతో కాలువలు కలుషితమవుతున్నాయని గ్రామస్థులు ఆరోపించారు. గురువారం పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేస్తూ వినతిపత్రం అందజేశారు. చిక్కాల దొరబాబు నిర్వహిస్తున్న ఆక్వా చెరువుల నుంచి వ్యర్థ జలాలను కాలువల్లోకి వదులుతున్నారని, దీనివల్ల సిరిపురం, వేలంగి, ఓదూరు గ్రామాల్లో భూగర్భజలాలు దెబ్బతింటున్నాయని, పశువులకు రోగాలు వస్తున్నాయని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరారు.

## విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంచాలి : డైట్ ప్రిన్సిపల్



**రాయచోటి మార్చి 12 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** రాయచోటి డైట్‌లో గురువారం జరిగిన రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో డైట్ ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు చదవడం, రాయడం, లెక్కించడంలో కనీస అభ్యసన సామర్థ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, ఆసక్తికరమైన బోధనా పద్ధతులను అవలంబించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ గిరిబాబు యాదవ్, డైట్ అధ్యాపకులు, రాయచోటి డివిజన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జ్యువెలరీ షాపులో ముసుగు దొంగలు.. 10 కేజీల వెండి చోరీ!



**తెనాలి టౌన్ మార్చి 12 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** తెనాలి పట్టణం షరాఫ్ బజార్‌లోని ఒక జ్యువెలరీ షాపులో చోరీ జరిగింది. గురువారం ఉదయం జ్యువెలరీ షాపుకు వచ్చి చూసే సరికి తాళాలు పగులగొట్టి ఉండడాన్ని గమనించిన యజమాని.. రెండో పట్టణ పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చి సీసీ కెమెరాలను పరిశీలించారు. అర్ధరాత్రి 1 గంట నుంచి 2 గంటల మధ్య గుర్తుతెలియని ఇద్దరు దుండగులు ముసుగులు ధరించి దుకాణం తాళాలు పగులగొట్టి లోపలికి వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. సంచిలో ఉన్న పది కేజీల ముడి వెండి, కౌంటర్ వద్ద ఉన్న 10 గ్రాముల బంగారు వస్తువులు చోరీకి గురైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. షో కేసుల్లో ఉన్న వెండి వస్తువులు అలానే ఉన్నాయి. డీఎస్పీ బి. జనార్ధనరావు, సీఐలు రాములనాయక్, సాంబశివరావు ఘటనా స్థలికి వచ్చి వివరాలు తెలుసుకున్నారు. క్లూస్ టీమ్ వచ్చి ఆధారాలు సేకరించింది. యజమాని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ముస్లిం స్మశాన వాటిక పనులను పరిశీలించిన ఎమ్మెల్యే, కమిషనర్



**మదనపల్లె మార్చి 12 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :**మదనపల్లె పట్టణంలోని ముస్లింల స్మశాన వాటికలో జరుగుతున్న అభివృద్ధి, పారిశుద్ధ్య పనులను ఎమ్మెల్యే షాజహాన్ బాషా, మున్సిపల్ కమిషనర్ ప్రమీల గురువారం పరిశీలించారు. మార్చి 15న నిర్వహించనున్న ‘సతామి’ పండుగ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది స్మశాన వాటికను శుభ్రం చేస్తున్నారు. పనులను 15వ తేదీ సాయంత్రానికి పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం, గురునాథ యాదవ్, నయాజ్ తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by K.S. Rangasayi and published from D.No: 1-3/21-16, Kamakotinagar, Vidyadharapuram, Vijayawada-520 012. (A.P.) and
Printed at SKYLINE PRESS, D.No: 1-3/21-16, Kamakotinagar, Vidyadharapuram, Vijayawada-520 012. (A.P.), Associate Editor : K. Neeraja, Ph: 0866-2411299. E-mail: netimanadesam.vja@gmail.com